సంపుటం 11 సంచిక 233 రిజిస్టర్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

19—7—1958 శనివారం హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

మొత్తం సోదరుని కుటుంబాన్ని హత్యచేసిన వ్యక్తి

హైదరాబాద్, జులై 18

భూముల పంపకంవద్ద వచ్చిన తగాదాను పురస్కరించుకొని శ్రీ కమ్మ నరసింలు అను మాజీసైనికుడు నిన్న యిక్కడికి సమీపంలోగల నర్సాల గ్రామంలో తన సోదరుని కుటుంబాన్ని మొత్తం హత్యచేశాడు. తరువాత తనే పోలీసు స్టేషనుకువెళ్ళి పట్టుబడ్డాడు.

హత్యగావించబడినవారు హంతకుని సోదరుడు, సోదరుని భార్య, సోదరుని నల్గురు పిల్లలు; మొత్తం ఆర్గురుగల కుటుంబం. పోలీసుదళంతో డి. ఎస్. పి. ఆ గ్రామానికివెళ్ళి దర్యాప్తు చేస్తున్నారు. (యు. పి. ఐ)

లేఖ బట్వాడాకు ఏడు సంవత్సరాలు!

హైదరాబాద్, జులై 18

హైదరాబాద్ ఆబిడ్ సర్కిల్ వద్ద గల పోస్టల్ సార్టింగ్ ఆఫీసు నుండి ఒక లేఖ అక్కడికి రెండు ఫర్లాంగుల దూరంలోగల ఫతేసుల్తాన్ గల్లీలోని ఒక చిరునామాకు బట్వాడా కావడానికి 7 సంవత్సరాలు పట్టింది! ఈ లేఖ ప్రస్తుతం ఎం ఎల్. సి గా ఎన్నికైన శ్రీ డి. వి. సుబ్బారావుశాస్త్రి పి. టి. ఐ స్టాఫ్ రిపోర్టర్ శ్రీ పన్నికర్ కు కర్నూలు నుండి 1951 డిసెంబరు 20 న వ్రాశారు. హైదరాబాద్ సార్టింగ్ ఆఫీసుకు ఆ లేఖ 1951 డిసెంబర్ 21 నవే చేరింది. కాని బట్వాడా జరిగింది మాత్రం 1958 జులై 17 న !! (ఎ. ఎస్ ఎస్)

మాస్కోవెళ్లి క్రుశ్చేవ్‌ను కలిసి హఠాత్తుగ నాసిర్ డెమాస్కస్ రాక

కోటికి పైగా 'హైదరాబాద్ కార్పొరేషన్ రాబడి

కొత్త బడ్జెట్‌లో ఇతోధిక సౌకర్యాల కల్పనకై రెండు కొత్తఅంశాలు: మేయర్ శ్రీకిషన్‌లాల్ వివరణ

(మా—వి) హైదరాబాద్, జులై 18

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టేమామూలు సౌకర్య కల్పనలకుకాక ప్రత్యేకపు పనుల నిమిత్తం ప్రజలు గంప ఖర్చుభరిస్తే కార్పొరేషన్ మిగిలిన మొత్తాన్ని భరించి ఆపనులు నిర్వర్తించడానికి, వందరూపాయల రెంటల్ విలువలోపు ఉండే ఇండ్లకు డ్రెయినేజ్ కనెక్షన్లు ఏర్పరచుకొనేందుకై యజమానులకు ఋణాలివ్వడానికి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యీయేడాది బడ్జెట్‌లో కొత్తగా అవకాశాలు కల్పించింది.

డ్రెయినేజి కనెక్షనుల నిమిత్తం ఋణాలిచ్చేందుకు కొత్త బడ్జెటులో 3 లక్షలు కేటాయించబడింది. ఈ యేడాది కొత్తగా కల్పింపబడిన యీ అవకాశాలను వినియోగించుకొని ప్రజలు నగర సౌందర్యం, పారిశుద్ధ్యములను పరిపోషించడంలో సహకరిస్తారని ఆశిస్తున్నానని మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ఈ యేడాది కార్పొరేషన్ ఆదాయం కోటి రూపాయలు పైగా ఉంది. అంటే 1957–58 ఆదాయం రు 8914720 పైన దాదాపు 11 లక్షల పెంపుదల అన్నమాట. ఆదాయంవలెనే ఖర్చుగూడా పెంచబడింది. గత యేడాది రు. 1598000 ఖర్చు జరిగితే యీ యేడాది రు. 2125250 లకు అవకాశం కల్పించబడిందని మేయర్ వివరించారు. కొత్త బడ్జెటులో మురికి పేటల నిర్మూలకు 2 లక్షలు, 50 శాతం విరాళం పద్ధతిని చేపట్టదలిచిన పనుల నిమిత్తం లక్ష రూపాయలు కేటాయించబడ్డాయి.

కార్పొరేషన్ డ్రెయినేజి విధానం 58 వేల కనెక్షన్ల వరకు ఉపకరిస్తుంది. ఇప్పటికి 18 వేల కనెక్షన్లున్నాయి. ఋణాల పద్ధతిని యీ యేడు అదనంగా 600 కనెక్షన్లు ఇచ్చే అవకాశం ఉంది. రెండేళ్ళలో యీ ఋణం వసూలు చేసుకోబడి తిరిగి యీ పద్ధతిపైనే వ్యయపరుపబడుతుంది.

నగర భత్యం రు. 6 లను కోరుతున్న కార్మికుల విషయమై తాము ప్రభుత్వానికి విన్నవించ

ఆర్మీనియాలో 3000 ఏళ్ళనాటి రథాలు

మాస్కో, జులై 13

సేవాన్ సరస్సు ప్రాంతంలో ఆర్మీనియన్ పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన త్రవ్వకాలలో 3000 సంవత్సరాల నాటి మూడు రథాలు బయటపడ్డాయి.

ఉరార్టూ రాజు అర్గిస్‌టిస్ (క్రీ పూ 8వ శతాబ్దం) చెక్కించిన కూచి ఆకారపు శిలాక్షరాలనుబట్టి చూస్తే యీ ప్రాంతంలో ఉర్జానా రాజ్యపు స్థానిక తెగలు నివసించేవారని తెలుస్తుంది.

రాతి పలకలతో నిర్మించబడిన గోడలూ, పైకప్పు కలిగివున్న సమాధులలో యీరథాలు దొరికాయి. చాలాకాలంపాటు గాలి తగలకుండా నీటిలో వున్నందువల్ల యీ రథాలు చెక్కు చెదరకుండా వున్నాయి. వాటికి నాలుగేసి కర్రచక్రాలున్నాయి రథాలకు ముందూ వెనుకా గల కవచాలవంటి కర్ర చెక్కలపై వున్న శిల్పరచన ఒక ప్రాచీన ఆర్మీనియన్ నగరను పోలివుంది. ఈ రథాలతో పాటుగా స్థానిక తెగల అధిపతులకు చెందిన యీ సమాధిలో రాతితోనూ, ఎముకలతోనూ చేసిన పనిముట్లు, బంగారు కంచుసగలు, మట్టితో చేసిన పశువులు, జంతువుల బొమ్మలు, కుండలు, రాగి, కంచు ఆయుధాలుకూడా వున్నాయి.

ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్
యొక్కఅనేక
మంత్రులు, కార్యదర్శులు జడ్జీలు, మొహతెమీములు, సెషన్స్ జడ్జీలు, కమిషనర్లు, కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, మున్సిఫ్‌లు, మేజిస్ట్రేట్‌లు, తహసీల్దార్లు, సివిల్ సర్జన్‌లు, కంటి సర్జనులు, మెడికల్ ఆఫీసర్లు, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్లు, కాలేజీ ప్రొఫెసరులు మరియు విద్యార్థులే కాక
దేశపు వ్యాపార వృత్తి గలవారు మరి ఇతరులుకూడ.
డాక్టర్
ఎస్. ఎమ్. లుఖ్మాన్
(కంటి చికిత్సా ప్రవీణులు)
యొక్క లాభకరసేవ, అనుభవములను ప్రశంసించినారు. మీరును మీ కంటి యొక్క అశక్తతను పరీక్షించుకొనుటకు పై డాక్టర్ గారి సలహా పొందుటకు తక్రింది అడ్రసుకు వచ్చి సంప్రదించగలరు.
మేనేజర్ షోరూం కార్ఖానా
హెడ్డాఫీస్
జనతాఆప్టిక్స్
టెలిఫోన్ నెం. 5141
మురళీధర్ బాగ్ లైన్
నిజాంషాహీరోడ్
బర్మాషెల్ పెట్రోల్ పంపు ఎదుట
బ్రాంచి ఆఫీసు-షాతషోరూం
సుల్తాన్‌బజార్
ఫోన్ నెం. 5277
హైదరాబాద్ (ద)

మీ కొఱకు
గోల్డ్ బార్
గిఫ్టు యోజన
జరస్కుకట్టర్
క్విన్స్-
గ్రైండ్‌వాటర్
క్విన్స్-బామ్
దయచేయండి
పూరన్‌దాస్
రన్‌చోడ్ దాస్
& సన్స్
హైదరాబాద్-(ద)

9వ వారము
శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం
కంపెనీవారి
శ్రీ కృష్ణ మాయ
తా॥ నాగేశ్వరరావు, రఘురామయ్య, ఏ.వి. సుబ్బారావు, జమున
రీగల్
హైదరాబాదు
ప్రీమియరిలీజ్.

విళంబి సం॥ అధికశ్రావణ శు॥ తదియ
సా. 6-8 మఖ రా. 1-21
ప వ. 2-6 మొ; 9-36 వరకు.
పుష్యమి కార్తె.
(శాలివాహన శకము: 28-4-1880)
1958 జూలై 19 శనివారము.

నేటి పరిస్థితి

ఒక మహాశక్తి నేడు మానవుని హస్తగతమైనది. మానవులంతాకలసి సద్భావముతో తమ జీవనమును దిద్దుకోవడానికి యీ శక్తి ఉపకరిస్తుంది. లేదా మానవ సమాజము ఇంతటితో మటుమాయం కావడానికి యీ శక్తి ఉపకరిస్తుంది. ఈ తరుణములో సామ్య యోగము కావ్యగానము చేస్తే చాలదు. దాని ని అనుసరించి కృషిచేయడం అత్యవసరమైనది. మనకు లభించిన విజ్ఞానమును మనకీ సంగతినే నిత్యము బోధిస్తుంది. ఆ ప్రబోధమే యీ యాత్రకు మూల కారణము.

—వినోబా

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280

1958 జూలై 19
శని వారము

తెలంగాణ అభివృద్ధి

(1)

రెండవ పంచవర్ష ప్రణాళికలో ఇంచుమించుగా మూడు సంవత్సరాలు గడచిపోవుచున్నవి. ఈ మూడు సంవత్సరాలలో తెలంగాణ అభివృద్ధి కొరకు జరిగిన కృషిని సమీక్షించుటకు ఇది చాల మంచి తరుణమని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ మూడు సంవత్సరాలలో జరిగిన కృషిని మొదటి పంచవర్ష ప్రణాళిక కాలమున జరిగిన కృషితో పోల్చిచూచుట గూడ చాల అవసరము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యేర్పడికూడ ఇప్పటికి రెండు సంవత్సరాలు ఇంచుమించుగా (మూడు నెలలు మాత్రమే తక్కువ) గడచిపోవుచున్నవి. రెండవ పంచవర్ష ప్రణాళికలోని యీ రెండు సంవత్సరాలు తెలంగాణమునకు సంబంధించినంతవరకు ముఖ్యాతి ముఖ్యమైనవి. అందుచేత యీ రెండు సంవత్సరాలలో తెలంగాణ అభివృద్ధి యే మార్గమున పురోగమించినదో పరిశీలించుటగూడ మిక్కిలి అవసరము.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాపన యొక్క పరమలక్ష్యము వెనుకబడిన ప్రాంతాలసర్వతో ముఖాభివృద్ధి. విశాలమైన యీ రాష్ట్రము వలన తెలంగాణమువంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సర్వతోముఖ కృషి జరుగగలదని విశ్వసించబడినది దృఢమైన యీ విశ్వాసముతో తెలంగాణ ప్రాంతమును ఆంధ్ర రాష్ట్రముతో చేర్చి తెలుగు సీమ కంతటికిని యేక రాష్ట్రము యేర్పాటుచేయు నిర్ణయము తీసికొనబడి యుండెను. అందుచేతగూడ తెలంగాణ ప్రాంతము యొక్క అభివృద్ధి కొరకు జరిగిన కృషిని ఒకమారు సమీక్షించుకొని, భవిష్యదభ్యుదయమునకు మార్గములను అన్వేషించుట మిక్కిలి యవసరమగుచున్నది.

తెలంగాణ అభివృద్ధినిగూర్చి ఉద్ఘాటించుట ప్రాంతీయ తత్వము యేమాత్రము కాజాలదు. ప్రాంతీయ తత్వమనగా ఇతర ప్రాంతాలమీద ద్వేషము మరియు తన అభివృద్ధినిగూర్చి శ్రద్ధలేని అహంకారము- "తెలంగాణము బాగుపడవలెను. తెలంగాణములో సర్వతోముఖాభ్యుదయము జరుగవలెను తెలంగాణలో దారిద్ర్యము, అనారోగ్యము, అజ్ఞానము నిర్మూలము కావలెను. ఇందు కొరకు తెలంగాణములో యీ యీ అభివృద్ధి కార్యాలు జరుగవలెను. తెలంగాణము యొక్క అవసరాలు యీ విధముగా నున్నవి; తెలంగాణము పట్ల యీ యీ అన్యాయాలు జరుగుచున్నవి; వాని నివారణ జరుగవలెను" అని కోరుటలో యే విధమైన ప్రాంతీయతత్వము లేదని నిస్సందేహముగా ఉద్ఘాటించవచ్చును. ఇటువంటి కోరికను ప్రాంతీయతత్వముగా నిరసించుట అవివేకము; తెలంగాణ ప్రాంతము మరియు తెలంగాణ ప్రజల అవసరాలను పరిశీలించి, వానిని పూర్తిచేయు పద్ధతులను నిర్ణయించుటకు ప్రస్తుత సమయము సర్వవిధాల సరియైనది.

నూట యేబది సంవత్సరాల నిరంకుశ పరిపాలనక్రింద తెలంగాణము నలిగిపోయి, తెలంగాణా ప్రజలు క్రుంగి, కృశించిపోయినారు. ఈ నూటయేబది సంవత్సరాలలో విపరీతమైన పన్నుల భారమును తెలంగాణ ప్రజలు మోయుట జరిగినది. అందువలన వారి ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైనది. తెలంగాణములో గడచిన రెండు శతాబ్దాలలో విద్యాసౌకర్యాలు యేమాత్రము లేకుండెనని చెప్పుటలో అతిశయోక్తి ఆవంతయును లేదు, విద్యాసౌకర్యాలతోపాటు, వైద్యసౌకర్యాలు కూడ ఇంచుమించుగా శూన్యమై యుండెను. రోడ్డు రవాణా సౌకర్యాలు బొత్తిగా లేకుండెను. వర్షాలు పడినచో ద్వీపకల్పములుగా తయారగు గ్రామాలు అసంఖ్యాకముగా నుండినవి; ఈనాటికిని ఉన్నవి. ఈ రెండు శతాబ్దాలలో యీ ప్రాంతమున నిరుద్యోగము ప్రబలి దరిద్రము తాండవించినది ఇటువంటి పరిస్థితులలో నుండిన తెలంగాణము అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుగవలెనని ఉద్ఘాటించుట సర్వవిధాల సహేతుకమైన కోరిక. ఈ కోరికను గమనించి, తన విధ్యుక్త ధర్మమును నెరవేర్చవలసిన బాధ్యత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముమీద కలదు. ఈ బాధ్యతా నిర్వహణనుగూర్చి ప్రజలపక్షాన సూచనలు, అభ్యర్థనలు, సలహాలు చేయబడుట ప్రజాస్వామిక సాంప్రదాయము ; ఈ విషయమై ఉలికిపడుట సమంజసము కాజాలదు. కావున తెలంగాణ ప్రజల కోరికలకు తగిన విలువనిచ్చి, వారి అవసరాలను దీర్చు కృషికి ప్రత్యేక ప్రాధాన్యతనీయవలసిన అవశ్యకత కలదు ఇది ఆంధ్ర ప్రదేశ్ యొక్క కనీస ధర్మము.

ముఖ్యమంత్రి ప్రభృతులైన అమాత్యులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము యేర్పడకముందు మరియు యేర్పడిన తరువాత పైన పేర్కొనిన సంగతులను గమనించి, తెలంగాణప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుపగలమని చేసిన ఉద్ఘాటనలు తెలంగాణ ప్రజానీకానికి బాగుగా జ్ఞప్తియున్నవి. ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక కాలమున తెలంగాణప్రాంత అభివృద్ధికొరకు జరిగిన కృషి సమీక్షించునప్పుడు యీ ఉద్ఘాటనను గమనించవలసియున్నది ఈ సందర్భమున తగిన వివరాలను సేకరించి కావలసిన సూచనలు గావించి, వానిని అమలు చేయించవలసిన కర్తవ్యము తెలంగాణ ప్రాంతీయ సంఘముమీద కలదని చెప్పవలసియున్నది.

మైసూర్ ఎగువసభ రద్దుకు సిఫారసు

గోర్వాలా కమిటీ నివేదిక అధికారికంగా విడుదల

బెంగుళూర్, జులై 18

మైసూర్ పరిపాలనపై గోర్వాలా కమిటీ రిపోర్టును మైసూర్ ప్రభుత్వం నిన్న అధికారికంగా విడుదల చేసినది.

ముఖ్యమంత్రి బి. డి. జట్టి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తొలుత ఈ నివేదికపై ప్రజల అభిప్రాయాలు గ్రహించిన తర్వాత ప్రభుత్వం తననిర్ణయాల తీసుకొనగలదని సూచించారు.

గోర్వాలాకమిటీ తన నివేదికలో మైసూర్ రాష్ట్రం ఎగువశాసనసభను రద్దుచేయడంలో మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకత్వాన్ని వహించాలని కోరినది మైసూర్ ఆర్థిక విచారణ కమిటీ లెక్కల ప్రకారం 1956లో రు. 1.70 లక్షలఖర్చు మైసూర్ ఎగువశాసన సభకుఉంటే అది ఇప్పుడు రు. 2.40 లక్షలకు పెరిగినది. మైసూర్ రాష్ట్రంలో ప్రజలు అందరూ ఎగువసభ రద్దుకు ప్రతికూలతను కలిగిలేరనీ అనుకూల్యాన్నే ప్రదర్శిస్తున్నారనీ దీనిపై చేయబడువ్యయం దుబారా ఖర్చేనని ఈ రిపోర్టులో పేర్కొనబడినది. ఇందు సభ్యులు వివిధరంగాలలో నిపుణులయి ఈ సభ ఉనికివల్ల ఎక్కువ ప్రయోజనముంటే దీనినిఉంచవచ్చునని కానినేడు అట్టి అవశ్యకత ఏదీకానరావడంలేదని అయితే మిగతా రాష్ట్రాలలో ఎగువ సభలు ఉన్నందున ఈ రాష్ట్రంలో అది ఉండాల్సిన అవసరంలేదని ఒకొక్క రాష్ట్రపు అవశ్యకతనుబట్టి ఎగువసభల ఉంచుకొనవచ్చని గోర్వాలా కమిటీ అభిప్రాయపడినది.

రెండవ సారి వింబుల్డను టెన్నిస్ ఛాంపియనుగా గెలుపొందిన ఆల్తియా గిబ్సను

న్యూయార్కులో పౌరసన్మానం

న్యూయార్కు, జూలై 18

వింబిల్డన్ టెన్నిస్ ఛాంపియన్ ఆల్తియా గిబ్సన్‌కు బుధవారంనాడు తన జన్మస్థలమైన న్యూయార్క్ నగరంలో బ్రహ్మాండమైన సన్మానం జరిగింది.

న్యూయార్కు మేయరు రాబర్టు వాన్సర్ అమెరికారార్థం ఒకసన్మాన సభ ఏర్పాటు చేసి. బుధవారాన్ని "టెన్నిస్ దినం"గా పరిగణించాలని ప్రకటించినది.

టెన్నిస్ క్రీడారంగంలో ప్రపంచ మంతటిలోనూ అత్యున్నత విజయచిహ్నంగా పరిగణింపబడే వింబిల్డన్ కప్పును మిస్ గిబ్సన్ 1957 లోనూ, 1958 లోనూ వరుసగా రెండుసార్లు గెలుచుకొన్నది. అంతేగాక వార్తర్న్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్పు 1958 కరిబియన్ ఛాంపియన్‌షిప్పు ఆమె పొందించింది.

మేయర్ ప్రకటనలో ఇలాఉన్నది: యువజనులలో ఉత్సాహంతోపాటే చేయాలనేవాంఛ రేకెత్తించే ఆనిగ్రో క్రీడా నిపుణురాలు తన కిరీటాన్ని హుందాగా స్త్రీలకు సహజమైన అందదండాలతోనూ ధరిస్తుంది

ఆమె న్యూయార్కు నగరంలో పుట్టిపెరిగింది. అత్యద్భుత క్రీడా ప్రవీణురాలుగా పరిగణన పొందింది. టెన్నిస్ క్రీడా రంగంలో అత్యున్నత స్థానం అలంకరించింది. తన చురుకుతనం, న్యాయవిచక్షణ, హుందాతనం సహనాలతో మహోజ్జ్వలరాలుగా జగద్విఖ్యాతి గాంచింది. అట్లాంటి మహామహిళ ఆల్తియా గిబ్సన్ అవటం మనకు గర్వకారణం.

దొంగను పట్టడానికి మంత్రగాండ్ల ప్రయోగం

రాజోట, జూలై 17

ఒక దొంగతనాన్ని పట్టడానికి పోలీసులు మంత్రగాండ్లను ప్రయోగించి విజయాన్ని సాధించిన విషయం పారపిప్ల గ్రామంనుండి వినవచ్చింది.

రు. 5,800 కరెన్సీ నోట్లను తన యింటి నుండి ఎవరో అపహరించారని నంగా అంబా అనేవాడు ఫిర్యాదు చేయగా రాజోట పోలీసులు మంత్రగాండ్లను పంపి ఆ డబ్బును యివ్వకుంటే గ్రామమంతా నాశనమౌతుందని బెదిరించుమన్నారు. వారలాచేయగా ఆ మరువాడు ఆ డబ్బును దొంగ దేవాలయంలో వేశాడు.

కారుతాకిడివల్ల ఒకరి మరణం

వరంగల్, జులై 18

గతరోజు స్థానికకామర్సు మరియు ఇండస్ట్రియల్ ఆఫీసు జీపు డ్రైవర్ జోరుగా జీపును నడిపిన కారణంగా అది ఒక మనిషికి తగిలి ఆ మనిషి వెంటనే మరణించినాడు.

మరణించిన వ్యక్తి పేరు గోరెంటల విశ్వనాథం; పరకాల తాలూకాకాపురస్తుడు. వరంగల్లు మైసమ్మగుళివద్దగల చౌరాస్తానుండి వస్తుండగా ప్రమాదములో చిక్కుకొని హాస్పెటాలుకు చేరిన వెంటనే మరణించాడు. పోలీసువారు డ్రైవరును అరెస్టు గావించి జామీనుమీద విడుదల చేసినారు. విచారణ జరుగుతూనే యుంది.

గౌడ విద్యార్థి వసతి గృహములో ప్రవేశము గోరు విద్యార్థులు నిర్ణీత పత్రములపై తమ దరఖాస్తులు తేది31-7-58లోగావసతిగృహ కార్యాలయములో అందజేయవలసి యుండును.

ప్రతి రోజు ఉదయము 8 ఘంటల నుండి సాయంత్రం 6 ఘంటల వరకు వసతిగృహకార్యాలయములో ప్రవేశ పత్రములు పొందవచ్చును.

అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుపగలమని చేసిన ఉద్ఘాటనలు తెలంగాణ ప్రజానీకానికి బాగుగా జ్ఞప్తియున్నవి. ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక కాలమున తెలంగాణప్రాంత అభివృద్ధికొరకు జరిగిన కృషి సమీక్షించునప్పుడు యీ ఉద్ఘాటనను గమనించవలసియున్నది ఈ సందర్భమున తగిన వివరాలను సేకరించి కావలసిన సూచనలు గావించి, వానిని అమలు చేయించవలసిన కర్తవ్యము తెలంగాణ ప్రాంతీయ సంఘముమీద కలదని చెప్పవలసియున్నది.

పశ్చిమరాజ్యాలప్రాబల్యంనుండి ఇరాక్ విముక్తి

సామ్రాజ్యవాద దేశాలకు ఇష్టంలేకనే లెబనాన్ జోర్డానులలో సైన్యాల దింపుడు

బ్రిటన్ అమెరికాలుతత్క్షణమే వైదొలగాలని రష్యా అభ్యర్థన

న్యూయార్కు, జులై 18

లెబనాన్ జోర్డాన్‌లనుండి అమెరికా బ్రిటన్ సైన్యాల తత్క్షణమే ఉపసంహరింప చేయనిచో ఈ వ్యవహారాన్ని సమితి జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం ముందు ఉంచగలనని గత రాత్రి భద్రతా మండలిలో సోవియటు ప్రతినిధి తెలియచేశాడు,

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి, ఇరాక్ పశ్చిమ రాజ్యాల ప్రాబల్యనుండి విముక్తమవడం అమెరికా బ్రిటన్‌లకు ఇష్టంలేదని అందువల్లనే ఇవి తమ సైన్యాలు మధ్య ప్రాచ్యంలో దింపి అరబ్ రాజ్యాల స్వాతంత్ర్యానికి ప్రమాదాన్ని కల్పిస్తున్నాయనీ వాదించాడు.

లెబనాన్‌నుండి అమెరికన్ సైన్యాలను జోర్డాన్‌నుండి బ్రిటిష్ సైన్యాలను తత్క్షణమే ఉపసంహరించాలని భద్రతా మండలిలో గత రాత్రి సోవియట్ యూనియన్ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

మండలి సమావేశంలో సోవియట్ తీర్మానాన్ని ఆ దేశ ప్రతినిధి సోబోలోవ్ ప్రతిపాదిస్తూ దీనిని వెంటనే ఆమోదింపవలసినదిగా కోరారు. లేనిచో రష్యా సమితి జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరగలదన్నారు. భద్రతా మండలి ఏడుగురు సభ్యులలో ఎవరైనా సమితి జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని పిలువవచ్చు. అందు వీటోకు అవకాశం ఉండదు. సమితి సభ్యత్వ దేశాలు 81 మెజారిటీ నిర్ణయాన్ని తీసుకొంటాయి. అరబ్ ప్రపంచానికి వ్యతిరేకంగా బ్రిటన్ అమెరికాలు దురాక్రమణకు తలపడినవని ఈ దేశాల సైన్యాల ఉనికివల్ల శాంతికి ప్రమాదం ఏర్పడినదని సోబలోవ్ అన్నారు.

సామ్రాజ్యవాద దేశాలు దురాక్రమణ కాంక్షను కలిగిఉన్నవని టర్కీలో గూడా అమెరికా సైన్యాలు దిగినవని తెలిపారు. సూయజ్ వ్యవహారం తమకు ప్రతికూలంగా ముగిసినందున సామ్రాజ్య వాద దేశాలు ఈ విధంగా ప్రతీకారాన్ని తీసుకొంటున్నాయని అన్నారు వీరు. మధ్య ప్రాచ్యప్రజల విముక్తికి ఇవి అడ్డంకిగా వ్యవహరిస్తున్నాయని వాదించారు.

ఈతని తర్వాత బ్రిటన్ ప్రతినిధి సర్ పియర్సన్ మాట్లాడుతూ జోర్డానులో బ్రిటన్‌కు ఎట్టి సైనికఉద్దేశాలు లేవని దాని స్వాతంత్ర్య పరిపోషణలో బ్రిటన్ తోడ్పడదలుస్తున్నదని బాహ్య ప్రమాదంనుండి జోర్డాన్ రక్షణకు భద్రతామండలి తగు నిర్ణయాల చేసిన బ్రిటన్ తనసైన్యాన్ని ఉపసంహరించుకొనగలదని వివరించారు. అమెరికన్ ప్రతినిధి హెన్రీకాబట్ లాడ్జి భద్రతా మండలి ఈ వ్యవహారంలో ఇప్పుడు వివరాలకు పోవలసినపని లేదని మధ్య ప్రాచ్యంలోని స్వతంత్ర దేశాలలోని ప్రభుత్వాలవిధ్వంసక చర్యలు హత్యల ద్వారా కూలగొట్టడానికి కుట్ర పన్నబడినదని దీనికి ప్రధాన స్థానం కైరో అని ఇటీవల ఇరాక్‌లో జరిగిన పరిణామాలు పేర్కొన్నారు.

సమితి ఇట్టి పరిస్థితిని సహింపగూడదని కోరారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఉమర్ లుత్ఫీ జోర్డాన్ స్వాతంత్ర్యానికి తమ దేశం ప్రమాదాన్ని కల్పిస్తున్నదన్న ఆరోపణలు ఖండించారు. అమెరికా, బ్రిటన్‌లే చిన్న రాజ్యాల స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నాయని అన్నారు. ఇరాక్ పశ్చిమ రాజ్యాల ప్రాబల్యంనుండి విడివడటం బ్రిటన్, అమెరికాలకు ఇష్టంలేక ఇట్టి చర్యలకు దిగినవని జోర్డాన్ లెబనాన్‌లలో సైన్యాల దింపినవని పేర్కొన్నారు. ఇరాక్‌లో పరిస్థితులు పూర్తిగా కుదుటబడి అదుపులో ఉన్నాయన్నారు.

ఫ్రెంచి ప్రతినిధిమధ్య ప్రాచ్యంలో బ్రిటన్ అమెరికాల చర్యల సమర్థించారు.

జపాన్ ప్రతినిధి లెబనాన్‌లో అమెరికన్ సైన్యం దింపబడటాన్ని వ్యతిరేకించారు. అమెరికన్ సైన్యంఅక్కడి నుండి ఉపసంహరింపబడేలా సమితి చూడాలని కోరారు.

ఇరాక్‌లోని అమెరికనులకు రక్షణ

సైన్యంలోని తిరుగుబాటుదారులు ఇస్తున్నారని అమెరికా స్టేట్ డిపార్టుమెంట్ తెలివిడి

వాషింగ్‌టన్, జూలై 18

ఇరాక్ సైన్యంలోని తిరుగుబాటుదారులు బగ్దాద్ నగరంలోని అమెరికన్ జాతీయుల ఆస్తి ప్రాణములరక్షిస్తున్నారని స్టేట్ డిపార్టుమెంటు ప్రతినిధి గత రాత్రి అంగీకరించారు. ఇరాక్‌లో మొత్తం 2వేల అమెరికన్‌లు ఉన్నారు.

సూరత్‌లో రేయాన్ ఫ్యాక్టరీ స్థాపన

బరోడా మహారాజా నిర్ణయం

బొంబాయి, జులై 18

బరోడా మహారాజా మరియు బాబూభాయ్ చినాయి సూరత్‌లో బరోడా రేయాన్ ఫ్యాక్టరీ పేరుతో ఒక రేయాన్ సిల్కు ఫ్యాక్టరీని తెరచుటకు నిర్ణయించారు.

దీని నిర్మాణ వ్యయం రు. 7న్నర కోట్లు. ఈ సంవత్సరం అక్టోబర్ లోనే ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిని ప్రారంభించగలదు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బరోడా మహారాజా తిగల్ అడ్వయిజర్ అగు కె. కె, షా జూలై 20వ తేదీన జపాన్‌కు ఈ సందర్భంగా వెళ్ళుతున్నారు. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన మిషనరీని కొనగలరు. శ్రీ షా జపాన్‌లో రెండువారాలు ఉంటారు. అక్కడి కుటీర పరిశ్రమల గూర్చి తెలుసుకొనగలరు.

అమెరికా బ్రిటను సైన్యాల ఉపసంహరణ

భద్రతామండలిచే సాధ్యం కానిచో జనరల్ అసెంబ్లీ

న్యూయార్క్, జులై 18

లెబనాన్ జోర్డాన్‌లనుండి అమెరికన్ బ్రిటిషు సైన్యాల ఉపసంహరింపచేయడంలో భద్రతామండలి అశక్తం అయిన సమితి జనరల్ అసెంబ్లీని సమావేశ పరచుటకు సోవియట్ రష్యా నిర్ణయించినది.

కల్లెడ ఫిర్కాలో ప్రభుత్వ భూములు

నిజామాబాద్, జులై 18

నిజామాబాదు తాలూకా కల్లెడ ఫిర్కాలో గ్రామ పట్వార్లు మరియు తహసీల్దారు ప్రభుత్వ భూములను బహిరంగముగా వేలము వేయక దొంగ వేలములు వేయుచు తమ పట్వారీలపైన మరియు వారి అనుచరులపైన పాటము గించుచు అట్టి భూములను అక్రమముగా ఎకరానికి అరువందల రూపాయల చొప్పున డబ్బు రాబట్టుచు అటు అమాయక ప్రజలకు యిటు ప్రభుత్వానికి తీరని నష్టము కల్గించుచున్నారని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శులయిన వై. వి. కృష్ణారావు మరియు నిజామాబాదు తాలుకా రైతుసంఘ కార్యదర్శులయిన నర్సారెడ్డి పరామగౌడుగార్లు రెవిన్యూమంత్రిని కల్సుకొని మెమోరాండము పెట్టుకొన్నారు. అందుకు వారు త్వరలో జిల్లా కలెక్టర్ గార్కి స్వయముగా పోయి విచారించటానికి ఉత్తర్వుచేయగలనని వాగ్దానము చేసినారు.

మధ్య ప్రాచ్య పరిస్థితిపై కేంద్రమంత్రి మండలి పరిశీలన

కొత్తఢిల్లీ, జూలై 18

కేంద్ర మంత్రివర్గం మధ్యప్రాచ్య పరిస్థితిని చర్చించుటకు నేడు అత్యవసర సమావేశాన్ని జరిపినది.

సహకార సూత్రాలపై ఒడంబడిక

యునెస్కోకు సోవియట్ ప్రతిపాదన

జెనీవా, జూలై 18

మిత్రరాజ్య సమితి ఆర్థిక సాంఘిక సంఘం నిన్నటి విస్తృత సమావేశంలో మిత్రరాజ్యసమితి ప్రత్యేక సంస్థల కార్యకలాపాల గూర్చి చర్చించింది.

సోవియట్ ప్రతినిధివర్గనాయకుడు ఎ. వి. జఖరోవ్ ప్రపంచ ఆరోగ్యసంస్థ తదితర అనేక ప్రత్యేక సంస్థల పనిని ప్రశంసించారు. శాస్త్ర విజ్ఞానం, సంస్కృతి, విద్యారంగాలలో సహకార సూత్రాల గురించి యూనెస్కో ఒక అంతర్జాతీయ ఒడంబడికను రూపొందించాలని ఆయన ప్రతిపాదించారు.

సోవియట్ ప్రతినిధివర్గం అభిప్రాయంలో ఒడంబడిక యీదిగువసూత్రాలపై ఆధారపడి వుండాలి అన్నారు జఖరోవ్: శాస్త్ర విజ్ఞానం, సంస్కృతి విద్యారంగాలలో పాటించబడే విజయాలు సకలదేశాల ప్రజలకూ అందుబాటులో వుండాలి; యీ రంగాలలో సాధించబడే విజయాల వినిమయము గురించి దేశాలమధ్య న్యాయమయిన ద్విపక్ష, బహుపక్ష ఒడంబడికలు జరగడం; తమవిద్యా, శాస్త్రపరిశోధనలను సాగించడానికి బడుగు దేశాలకు ఆర్థికంగా అభివృద్ధి పొందిన దేశాలచే విస్తృత సహాయం; ఇతర దేశాలలో శాస్త్ర విజ్ఞాన, సంస్కృతి, విద్యా తంగాలలో సాధించబడిన విజయాలను గూర్చి జాతీయ విద్యా సంస్థలలో అధ్యయనాన్ని ప్రోత్సహించడం; శాస్త్ర విజ్ఞానం, సంస్కృతి, విద్యా విషయాలలో కొన్ని దేశాలు యితర దేశాలపై వ్యతిరేక ప్రచారం చేయకుండా వుండడం.

అంతే కాకుండా, ప్రత్యేక సంస్థల్లో కలిసి మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి, యిటీవలి సంవత్సరాలలో జరిగిన శాస్త్ర విజ్ఞాన సంస్కృతీ విద్యారంగాలలో అంతర్జాతీయసహకారాభివృద్ధిగురించి ఒకసర్వే తయారుచేయాలనీ, అలాంటి సర్వే రాబోవు మిత్రరాజ్యసమితి ఆర్థిక సాంఘిక సంఘ సమావేశంలో చర్చించబడాలనీ జఖరోవ్ ప్రతిపాదించారు.

సహజసంపదల పరిరక్షణ, వినియోగాల గురించి 1960 లో ఒక సమావేశంజరపాలని ప్రతిపాదించి సోవియట్ ప్రతినిధి, ఆసమావేశంలో సోవియటు శాస్త్రజ్ఞులు పాల్గొంటారని తెలియచేశారు. 1949 లో జరిగిన యిటువంటి సభ జయప్రదమైనదని ఆయన పేర్కొన్నారు [టాస్].

భూగర్భంలో వనం

కజఖ్‌స్తాన్‌లో బయట పడిన ఉదంతం

ఛిమ్‌కెంట్, జూలై 18

కజఖ్‌స్తాన్ శాస్త్రవిజ్ఞానపరిషత్తుకు చెందిన జంతుశాస్త్ర పరిశోధనా బృందం వారు ఛిమ్‌కెంట్ పట్టణానికి వాయవ్యదిశలో 76 మైళ్ళ దూరాన కరాటావ్ పర్వతాలలో, 520 అడుగులలోతున పెరుగుతున్న మల్బరీ చెట్లతోట గల ఒక గుహను కనుగొన్నారు. ఈ గుహ ముఖద్వారం గుండా మధ్యాహ్నం పూట సూర్యకిరణాలు లోపలికి చొచ్చుకు పోతాయి. గుహ మధ్యభాగంలో 228 అడుగుల ఎత్తుగల గుమ్మట గోపురంద్వారా కొద్ది కొద్దిగా నీరుప్రవేశిస్తూంది. గుహ గోడలు రంగురంగుల కాల్సైట్, పాలరాయి, సున్నపురాయితో ఏర్పడ్డాయి. ఈ తోటలో పావురాలు, తదితర పక్షులు కొన్ని ఎగురుతూండడం కూడా గమనించారు శాస్త్రజ్ఞులు. (టాస్)

జోర్డానుకు బ్రిటిష్ సైనికుల చేరవేత

లండన్, జులై 18

బ్రిటిష్ పారాచూట్ సైన్యపు రెండు బటాలియన్‌ల జోర్డాన్‌లో దింపడం నేటితో పూర్తి కాగలదని ఇక్కడ అధికారికంగా ప్రకటింపబడినది. ఈ బటాలియన్‌లందు 16 వందలమంది సైనికులు ఉన్నారు.

రోమ్‌లో అమెరికన్ వ్యతిరేక ప్రదర్శనలు

రోమ్, జులై 18

ఇక్కడి అమెరికన్ రాయబార కార్యాలయం మరియు ఇటాలియన్ పార్లమెంట్ బిల్డింగు ముందు కమ్యూనిస్టులు అమెరికా వ్యతిరేక ప్రదర్శనల జరిపారు ఈ సందర్భంలో పోలీసులు 67 మందిని అరెస్టు చేశారు. అయిదుగురు పోలీసులకు ప్రజల వల్ల స్వల్పంగా గాయాలు

ఏడుగురు దొంగల ముఠా పట్టుబడి

నెల్లూరుజిల్లా నిడ్డిపురం గ్రామంలో

హైదరాబాద్, జులై 18

నెల్లూరుజిల్లా నిడ్డిపురం గ్రామంలో కొమ్మివెంకట సుబ్బడు నాయకత్వంలో ప్రవేశిస్తున్న ఏడుగురు దొంగల ముఠాను పోలీసులు కస్టడీలోనికి తీసుకొన్నారు.

వీరు వెంకొలి అంకడు అనే అతని ఇల్లును తమ రహస్య స్థావరంగా ఏర్పరచుకొని నెల్లూరు గుంటూరుజిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో కన్నపు దొంగతనాల చాలాకాలంనుండి చేస్తున్నారు. వీరివద్ద రు. వెయ్యి విలువగల ఆస్తి పట్టుబడినది. ఇంకా వీరు చిత్తూరు, శ్రీకాళహస్తి జిల్లాలలో కొన్ని దొంగతనాలకు బాధ్యులని గూడా తెలుస్తున్నది.

భారతదేశానికి ఆహార ధాన్యం

అమ్మకానికి యు. ఎస్. వ్యవసాయశాఖ ఆమోదం

వాషింగటన్, జులై 18

భారతదేశం $99196800 డాలర్ల విలువగల ఆహార ధాన్యాల కొనడాన్ని యునైటెడ్ స్టేట్సు వ్యవసాయ శాఖ ఆమోదించినది. ఈ ధాన్యం భారతదేశానికి భారత నౌకలలోనే విక్రయించబడుతవ

రాష్ట్రాల మత్స్య పారిశ్రామిక శాఖా మంత్రుల సమావేశం

మైసూరు, జులై 18

దేశంలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయడంలో ఎదుర్కొనవలసిన సమస్యలను గురించి రాష్ట్రీయ మత్స్య పారిశ్రామికశాఖ మంత్రుల సమావేశంలో చర్చలు జరిగాయి.

కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, మధ్యప్రదేశ్, కేరళ, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల మత్స్య పారిశ్రామిక శాఖామంత్రులూ, పశ్చిమబెంగాల్, మద్రాసు, బొంబాయి పంజాబు, జమ్ము-కాశ్మీర్ రాష్ట్రాల ప్రభుత్వోద్యోగులూ ఆయా రాష్ట్రాలలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు.

ప్రెసిడెంట్
ఫౌన్‌టెన్ కలములు



ప్రతిచోట అమ్మబడును
49.

సహాయ నర్సులు మంత్రసానుల దాయాల శిక్షణ

న్యూఢిల్లీ, జులై 18

సమాజ వికాస కార్యక్రమం కింద సాగర్‌లోని మాతా శిశు సంరక్షణాలయంలో 2 ఏళ్ళ పాటు 10 మంది సహాయ నర్సు మంత్రసానులకు శిక్షణ యివ్వగలందులకై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖవారు 7000రూపాయల మొత్తాన్ని మంజూరు చేశారు. మొదటి వాయిదా కింద ఈమొత్తం మంజూరు చేయబడింది.

సమాజ వికాసకార్యక్రమము క్రింద ఇంఫాల్‌లోని సివిల్ ఆసుపత్రిలో సహాయనర్సు, మంత్రసానుల శిక్షణ పథకాన్ని 1958-59 లో కొనసాగించడానికి మంత్రిత్వశాఖ అనుమతి ఇచ్చింది.

100,000 రూపాయల ఖర్చుతో మణిపూరులో 1958-59 లో దాయాలకు శిక్షణ యిప్పించాలనే పథకం కూడా ఆమోదించబడింది.

వైద్య కళాశాలల స్థాపనకు కృషి

(మా. వి.)

వరంగల్లు, జులై 18

రు. 15 లక్షలనుండి 20 లక్షలవరకు స్థానిక ప్రజలు విరాళాలనిస్తే కేంద్ర ప్రభుత్వంనుండి రు. 50 లక్షల సహకారం లభిస్తుందనీ అప్పుడు వరంగల్, తిరుపతి, కాకినాడలలో మెడికల్ కాలేజీల నెలకొల్పటం సాధ్యపడునని రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయమైనట్లు తెలుస్తున్నది.

ఇందు కనుగుణంగా ప్రజలనుండి విరాళాలు సేకరించటానికి వరంగల్, నల్గొండ, కరీంనగరం, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలకు అధికార అనధికార ప్రముఖులతో గూడిన ఒక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీకి వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

పత్తి ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, జులై 18

1956-57లోకంటె 1957-58లో పత్తి పంట విస్తీర్ణము ఉత్పత్తి పెరిగినట్లు లెక్కలవల్ల తేలింది. 1956-57 లో పాక్షికంగా సవరించిన అంచనానుబట్టి పత్తిపంట విస్తీర్ణం 19,899,000 ఎకరాలు కాగా, 1957-58లో దేశవ్యాప్తంగా వేసిన తొలిఅంచనానుబట్టిపత్తి పంట విస్తీర్ణం 20,150,000 ఎకరాలని తేలుతోంది. 1956-57లో 4,785,000 బేళ్ళదూది ఉత్పత్తికాగా, 1957-58లో 4,758,000 బేళ్లదూదిఉత్పత్తిఅయింది. అంటే విస్తీర్ణం నూటికి 1.3 వంతులు లేదా 2,85,000 ఎకరాలు ఉత్పత్తి నూటికి 0.4 వంతు లేదా 18,000బేళ్లు పెరిగిందన్నమాట.

బొంబాయి, పంజాబు మధ్యప్రదేశ్‌లలో పత్తిపంట విస్తీర్ణం పెరిగింది. విత్తునాటే కాలంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంవల్ల ఎక్కువ విస్తీర్ణంలో పత్తిపంట వేయడం జరిగింది. కాగా మైసూరు ఆంధ్రప్రదేశ్‌లలో పత్తిపంట విస్తీర్ణంతగ్గింది.

రాజస్థాన్, మద్రాసు, పంజాబులలో పత్తిఉత్పత్తి పెరిగింది కాగా మధ్యప్రదేశ్ బొంబాయిలలో పత్తి ఉత్పత్తి తగ్గింది.

బెంగాల్, జారిల్లా రకాలపత్తి ఉత్పత్తి అధికంఅయింది. అమెరికన్, ఊమ్మరాకాలపత్తి, హైదరాబాదు గావొలానిరకం పత్తిఉత్పత్తి తగ్గింది. పొట్టిపింజపత్తి ఉత్పత్తిభాగా అధికమైంది.

1956-57లో 1,657,000 టన్నుల పత్తివిత్తనాలు ఉత్పత్తి అయాయని పాక్షికంగా సవరించబడిన అంచనాల వల్ల తెలుస్తున్నది. కాగా 1957-58లో 1,664,000 టన్నుల పత్తి విత్తనాలు ఉత్పత్తి అయినట్లు అంచనా వేయబడింది.

లెబనాన్ తిరుగుబాటు దారులచే ఇద్దరు అమెరికన్ ఖైదీల అపహరణ

కొన్ని గంటల తర్వాత తిరిగి విడుదల

బీరుట్, జులై 18

లెబనాన్ తిరుగుబాటుదారులు ఇద్దరు అమెరికన్ సైనికుల లేవనెత్తుకొనివెళ్ళి కొన్ని గంటల తర్వాతవిడుదల చేశారు.

బీరుట్‌నేవునుండి విమానాశ్రయానికివెళ్ళుచుండగా వీరుప్రయాణించారు. పొరపాటున ప్రమాద మండలంలో ప్రవేశించారు. వీరు తిరుగుబాటుదారులచే విడుదల చేయబడిన అనంతరం అమెరికన్ అధికారులు వీరిని చాలా సేపు విచారణ జరిపినారు.

మాస్కోలోని యు.ఎస్. దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శనలు

లెబనాన్‌కు అమెరికాసైన్యాన్ని పంపినందుకు

మాస్కో, జులై 18

ఇక్కడి యునైటెడ్ స్టేట్సురాయబార కార్యాలయంముందు వందలాది యువకులు లెబనాన్‌కు అమెరికా సైన్యాన్ని పంపినందుకు ఆక్షేపణగా ప్రదర్శనల జరిపారు.

అమెరికా విధానం లెబనాన్ మరియు ఇతర స్వతంత్ర అరబ్ దేశాల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు భంగకరంగా ఉన్నదని ఇది సామ్రాజ్యవాద చర్య అని విమర్శించారు.

అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల పరిస్థితి

(మా. వి.)

వరంగల్లు, జులై 18

స్థానిక ఆయుర్వేద వైద్య ప్రముఖులు పుర ప్రముఖులు కలసి బహు ప్రయాసలతో ఆకారపు నర్సింగంగారి దేవాలయ ఆవరణలో 1956 సం॥ నవంబరు 19 న అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాలనుస్థాపించారు. ఈసందర్భంగా స్థానిక తెలంగాణా ఆయుర్వేద వైద్య మండలివారు పదివేల రూపాయిలనువిరాళంగా ఇచ్చునటుల ఇతరులవల్ల 20వేల రూపాయల విరాళములను సేకరించుటకు ఏర్పాట్లు చేసుకొని ప్రభుత్వంవారికి విజ్ఞాపన చేసుకొనగా ప్రభుత్వం ఆ సంవత్సరానికి 80 వేల రూపాయలను మంజూరి చేసినది. ఇకపోతే జిల్లాబోర్డువారు 15 వేల రూపాయలను పైకళాశాలకు ఇచ్చుటకు తీర్మానించినా అది అమలులోకి రాలేదు. వైద్య మండలి వాగ్దానము చేసినప్రకారం పది వేలలో రు 3 వేల నాలుగువందలుమాత్రం వసూలు కాబడినది. ప్రభుత్వంవారి ద్వారా రావలసిన 80 వేలలో సుమారు 20 వేలు రాబట్టటం జరిగి అట్టి డబ్బును అవసరమనుకొన్న పరికరములను కళాశాలకు ఖరీదుచేసియుండిరి. కాని కళాశాల ప్రారంభించబడినప్పటినుండి ఈ రోజువరకు జరిగిన ఖర్చుల వివరాల లెక్కలన్నీ అగమ్యగోచరంగావున్నవి. ఆడిటర్ల అభిప్రాయం వారి రిపోర్టు ఇంతవరకు ప్రకటించబడలేదు. ఈ కళాశాల పరిస్థితిని వివరిస్తూ పాలక సంఘ సభ్యుడు శ్రీ భారతీస్వామి ఒక సుదీర్ఘ ప్రకటన చేశారు.

పళ్లను నిలపచేసే పరిశ్రమ

ఉత్పత్తులు రెట్టింపు కావాలని పరిశ్రమల మంత్రి అభ్యర్థన

న్యూఢిల్లీ, జులై 18

పళ్లను, శాకాహారాలను నిలవచేసే పరిశ్రమలలో ఉత్పత్తులు ద్వితీయ ప్రణాళికా కాలంలో రెట్టింపు కావాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా ఫలహార పరిశ్రమల అభివృద్ధి సంస్థలో తొలి సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

ఈపరిశ్రమలలోఉత్పత్తులు1955-56వ సంవత్సరంలో 20,000 టన్నులు కాగా 1960-61 నాటికి 50,000 టన్నులు కామన్నదనీ, 1957 వరకూ సుమారు 7 కోట్ల రూపాయల విలువగల పాక్షి ఉత్పత్తులు ప్రతి ఏటా విదేశాలనుంచి దిగుమతి చేసుకోబడేవనీ పరిశ్రమల మంత్రి అన్నారు.

మంగోలియా ఎడారిలో నరవానరుడు

మాస్కో, జులై 18

మంగోలియా మధ్య ప్రాంతాలలో మర్కటాకృతి కలిగిన మానవుడుండవచ్చునని ప్రొఫెసర్ బి. పోర్‌ష్నేవ్ "కొమ్సొమోల్ స్కయాప్రవ్దా" పత్రికలో వ్రాశారు.

ఆల్మాస్ అనబడే యీప్రాణికోటిని వర్ణిస్తూ మంగోలియన్ ప్రొఫెసర్ రించేన్ ఇవిచాలపరకు మానవులను పోలివుంటాయనీ, వాటి వొంటిమీద నిగనిగలాడే ఎర్రటి నీలినీలి జూలు కప్పివుంటుందనీ, వొంటిమీద ఈ విధమైన జూలు కలిగివుండడం స్టెప్పీలలోని జంతువుల సహజలక్షణం కాదనీ, ఇవి ఒకవిధమైన అపూర్వ నరవానరాలనీ వర్ణించారు. ఎత్తులో అవి మంగోలులను పోలివుంటాయి. మోకాళ్ళువంచి ముందుకు వంగినడుస్తాయి. వాటి దవడలు బలిష్టమైనవి. గుంటలవంటినుదుళ్ల మీద కనుబొమ్మలు మంగోలులకు వలెనే ఎత్తుగా వుంటాయి.

ఇటీవలి శాస్త్ర పరిశోధనలబట్టి ఆధునిక మానవుల అవతరణానంతరం కూడా రాతియుగపు మానవులు చాలాకాలం జీవించివున్నట్టు తెలుస్తున్నది. సోవియట్ శాస్త్రజ్ఞుడు ఆదిమానవులకు పూర్వమున్న నరవానరుడు దుర్గమమైన పర్వతాలలోనూ, ఎడారులలోనూ నేటివరకు వున్నాడని అభిప్రాయపడుతున్నాడు. ఆయన యీజంతువులను ఆ రాతియుగపు నరవానరులని జీవిత వైఖరినిబట్టి కాక, కేవలం వాటి శారీరక వైఖరిని బట్టి నిర్ధారిస్తున్నారు. ఇవి కేవలం, మానవ లక్షణాలులేని జంతువులుగానే పెరిగిన నరవానరాలు. (టాస్)

ఇరాక్‌లో ప్రజారక్షణ దళాలు

దేశమంతటారిక్రూట్‌మెంట్ ప్రారంభం

బగ్దాద్, జులై 18

ఇరాక్ హైకమాండ్ చేసిన ప్రకటనలో దేశరక్షణలోసైన్యానికితోడ్పడుటకు ప్రజారక్షణ దళాలు గూడా ఏర్పరచబడుచున్నవని పేర్కొనబడినది.

ఈ క్రొత్త దళాలకై వాలంటీర్ల రిక్రూట్‌మెంట్‌కూడాను దేశమంతటా కేంద్రాలు ఏర్పరచబడుచున్నవి.

మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కృషి

న్యూఢిల్లీ, జులై 18

మత్స్య పరిశ్రమవల్ల భారతదేశానికి ఏటా 60 కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. భారతదేశపు కోస్తా వెంట సుమారు 10 లక్షల మంది పల్లెవాళ్ళు అహోరాత్రాలు 78,400 పడవలలో చేపలుపడుతూ ఉంటారు. భారతదేశంలో ఏడాదికి సగటున పల్లెవాళ్ళుతలకు 2500 పౌన్ల చేపలు మాత్రమే పడుతూ ఉంటారు. కాగా కొన్ని విదేశాలలో ఏడాదికి మనిషికి 80,000 టన్నుల వరకు చేపలు పట్టడం కద్దు.

మత్స్యపరిశ్రమనుఅభివృద్ధిచేసేనిమిత్తం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. రెస్తవాళ్ళకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం చేపలు పట్టేపడవలను యంత్రచోదితం చెయ్యడం చేపలను నిల్వఉంచే ఏర్పాట్లుచేయడం, లోతునీళ్ళలో చేపలుపట్టేస్థావరాలను ఏర్పాటుచేయడం, పరిశోధనలు సాగించడం ఇత్యాది కార్యక్రమాలను ప్రభుత్వం సాగిస్తోంది.

మత్స్య పరిశ్రమకు సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి కేంద్రానికి రాష్ట్రాలకుమధ్య సహకారాన్ని నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం 39 మంది సభ్యులతోకూడిన కేంద్ర మత్స్య పరిశ్రమ మండలి నొకదానిని ఇటీవల నెలకొల్పింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య పరిశ్రమఅభివృద్ధి నిమిత్తం 10 కోట్ల వెచ్చించగలదని తెలుస్తున్నది. ఇందులో 82 లక్షలు పడవల బాగుచేతకు వినియోగించబడుతుంది.

ఈనాడు ఇండియా కోస్తావెంట 800 పైగాయంత్ర చోదితమైన పడవలలో చేపలుపట్టడం జరుగుతోంది. బొంబాయిలో స్థానికంగా ఉపయోగించే పడవలను యంత్రసజ్జీకృతం చేస్తున్నారు మద్రాసు, కేరళ, ఆంధ్ర రాష్ట్రాలలో పడవలకు కొత్త సమూనాలు రూపొందిస్తున్నారు.

బొంబాయి సమీపంలో సత్పతివద్ద, సౌరాష్ట్రంలో వెరవల్ వద్ద, కేరళలో కొచ్చిన్ వద్ద మద్రాసులో ట్యూటికారన్ వద్ద పల్లెవాళ్లకు శిక్షణ యివ్వడానికి కేంద్రాలు ఏర్పాటుచేయబడ్డాయి. మైసూరు రాష్ట్రంలో మంగుళూరువద్ద ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడవద్ద కొత్త శిక్షణ కేంద్రాలు ప్రారంభించబడుతున్నాయి. ఈ కేంద్రాలలో ఒక్కొక్కసారి ఇరవై ఏసి మంది అభ్యర్థులను చేర్చుకుని వారికి మొత్తం ఆరేసి నెలల పాటు శిక్షణ యిస్తారు.

బొంబాయి, మంగుళూరు, కాలికట్, కొచ్చిన్, క్విలన్ త్రివేండ్రం, మద్రాసు, కలకత్తాలలో చేపలనుంచి నిల్వ ఉంచే సౌకర్యాలు ఉన్నాయి.

ఇండియాలో 1958లో మత్స్య పరిశ్రమను అభివృద్ధిపరచే నిమిత్తంఆహార వ్యవసాయసంస్థ సుమారు 15 మంది మత్స్యపరిశ్రమ నిపుణులను పంపించగలదని తెలుస్తున్నది.

సోషలిస్టు పార్టీనుండి శ్రీగోవిందరెడ్డి, శ్రీత్రిపాఠీల బహిష్కరణ

హైదరాబాద్, జులై 18

సోషలిస్టు పార్టీనుండి ఆరు సంవత్సరాలపాటు శ్రీ మల్కాగోవిందరెడ్డి [మైసూరునుండి రాజ్యసభ సభ్యుడు] ఐదేళ్ళపాటు శ్రీ రాంనారాయణ త్రిపాఠి [యు. పి. డిప్యూటీ స్పీకర్] బహిష్కరించబడ్డారు.

పార్టీ నియమావళికి విరుద్ధంగా వీరిరువురు తమపదవుల్ని నిర్వహిస్తున్నారు కావున వారు పదవుల్ని వదులుకోవాలని పార్టీ ఆదేశిస్తే వారు వినలేదు: కాగా యీ బహిష్కరణలు జరిగాయి. జనరల్ ఎన్నికల్లో ఓడిపోయినవారు రాజ్యసభకు పోటీ చేయరాదన్న నిబంధన ఉన్నప్పటికీ శ్రీ గోవిందరెడ్డి పోటీచేసి ఉన్నారు. యు. పి. సభ్యాగ్రహోద్యమంలో శ్రీ త్రిపాఠి పాల్గొనలేదట. ఈరెండు ఆరోపణలను ఇరువురిపై మోపి సోషలిస్టుపార్టీవారిని బహిష్కరించింది.

రాయల్

హైదరాబాద్

ఆదివారం, జులై 20

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 భక్తి మకరంద్ (ఎ.భ), 7-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ (ఎ.భ) 8-00అం-వా, 8-15హిం-వా, 8-30 మందాకిని: 8-45 అంధోనీ మాక్యుస్: గీత్ (ఎ.భ); 9-00 పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-45 నేటి వినోద కార్యక్రమము 10-15 ప్రణాళిక ప్రగతి ప్రసంగము 10-20 ఆర్. హనుమంతరావు: గీతావళి (ఎ.భ), 10-00 సి సుందరమ్మ 11-00 అంబాదాస్ అప్టే: తుమ్రీ భైరవి 11-15 శార్దూల్ సింగ్: పఖ్‌వాజ్ 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్ర జగత్ (భ) 1-00 మగాటీలో కార్యక్రమము 1-45 వీణ (భ), 1-50 తె-వా. 2-00 శాస్త్రీయ సంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామీణ మసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 శార్దూల్ సింగ్. తబ్లా 7-45 అంబాదాస్ అప్టే: 8-15 శార్దూల్ సింగ్: తబ్లా 8-30 సుగమ్ సంగీత్ 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి (మద్రాస్ నుండి రిలే) 9-45 ఎ. వి. సావిత్రి గీతావళి (ఎ.భ), 10-00 సి. సుందరమ్మ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని (ఎ-భ). 7-00 తె-వా, 7-15 పాలఘాట్ కె. వి. నారాయణస్వామి (ఎ.భ), వి. త్యాగరాజన్: వయొలిన్ డి. రామమోహన రావు: మృదంగం 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 మందాకిని (హైదరాబాద్ నుండి రిలే) 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము 1-30 శాస్త్రీయ సంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (ఎ.భ), 2-20 బాలవినోదం (హైదరాబాద్ నుండి రిలే) 3-00 కన్యాశుల్కం (మద్రాసు నుండి రిలే) 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15గ్రామస్థులకార్యక్రమము 7-30 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష కె. సత్యనారాయణ 7-40 సుగమ్ సంగీత్ (ఎ.భ), 8-00 చిరాల వెంకటేశ్వర్లు 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 శాస్త్రీయ సంగీతము (భ). 9-00 అం-వా, 9-15 సుగమ్ సంగీత్(ఎ.భ), 9-30 రసమయి (మద్రాసునుండి రిలే) 9-45 శాస్త్రీయ వాద్య సంగీతము (భ), 10-00 చిరాల వెంకటేశ్వర్లు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పదవీభ్రష్టంచేయబడిన ఇరాకినాయకులు

విచారించబడుతారట

టోకియో, జులై 18

పదవీభ్రష్టం చేయబడిన ఇరాకీరాజకీయ నాయకులందరు త్వరలో విచారణకు ఉంచబడగలరని టోకియో రేడియో ప్రకటిస్తున్నది. ఇప్పుడు వీరంతా అరెస్టులో ఉన్నారు.

డాక్టర్ సోహన్‌సింగ్

న్యూఢిల్లీ, జులై 18

న్యూఢిల్లీలో చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సలో పేరు ప్రతిష్ఠలు సంపాదించిన డాక్టరు సోహన్ సింగ్ ఐరోపాలోనూ, అమెరికాలోనూ ఆరు నెలలపాటు పర్యటించి పరిశీలన చేసే నిమిత్తం క్రిందటి నెల ప్రయాణమయి వెళ్ళారు.

చెముడు రావటానికి కారణమైన ఓటో సెలెరోసిస్ వ్యాధిని నిర్మూలించటంలో అద్భుతమైన ఆపరేషన్ కనిపెట్టిన న్యూయార్కు డాక్టరు సామ్యూల్ రోజెన్ దగ్గర డాక్టర్ సింగ్ పనిచేస్తారు. భారతదేశాన్ని రెండు పర్యాయములు సందర్శించి, తన అమోఘమైన ఆపరేషను విధానం అమెరికన్ సర్జన్ రోజెన్ ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అమెరికాలో తన చికిత్సారంగానికి సంబంధించిన వైద్య పరిశోధన కేంద్రాలను కూడా డాక్టర్ సింగ్ సందర్శించారు.

పార్లమెంటు తాలూకు అధికార భాషా విచారణ సంఘం

న్యూఢిల్లీ, జులై 18

పార్లమెంటు తాలూకు అధికార భాషా విచారణ సంఘం సమావేశమై అధికార భాషాకమిషను సిఫార్సులను మరికొంతదూరం పరిశీలించిందనీ, శ్రీ గోవింద వల్లభ్ పంత్ సమావేశానికి అధ్యక్షత వహించారనీ, పార్లమెంటు తాలూకు అధికారభాషావిచారణ సంఘం మళ్ళీ సమావేశం అవుతుందనీ అధికారికంగా ప్రకటించబడింది.

7 వ మహత్తర వారము.

సిప్పీ ఫిలిమ్స్

12,0' CLOCK

(REVISED) (12 గంటలు)

తారాగణం: గురుదత్, వహీదారెహమాన్, శశికళ, రహమాన్, టమ్ టమ్, హెలెన్, జానీవాకర్.

అశోక్- హైద్రాబాద్.

నేడు 3-30 గం॥ మ్యాటినీ.

(Trupix) విజయ రిలీజ్.

4 వ సంయుక్త వారము

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.

దీప్-ప్రదీప్ వారి

* పోలీస్ *

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, దీప్ భోస్లా నాదిర, ధుమాల్, ఓంప్రకాశ్, భగవాన్.

(గెస్టారిస్సు)

ప్రభాత్ - హైద్రాబాద్.

అజంతా- సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix)

సమాజములో జరుగు లోపాలోపములు తెలిసికొనుటకు, ఇది చక్కనితార్కాణము. తోడిమనవుడితో మానవు ఏవిధముగా సహకరింపవలెనో మీరే తెలుసుకోండి:

రూప్‌కళాపిక్చర్స్ సమర్పించు

* పర్వరిష్ *

తా॥ మాలాసిన్హా, రాజ్‌కపూర్, నజీర్ హుసేన్, లలితాపావర్, కృష్ణకాంత్, మహమద్, షీలావాజ్ అండ్ రాధాకృష్ణ.

సంగీతం: దత్తారామ్

దర్శకత్వం: ఎస్. బెనర్జి

త్వరలో మీ అభిమాన థియేటరులయందు వచ్చుచున్నది.

(Trupix) మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల

6 వ సంయుక్త వారము

జలరుహా వారి

రాజనందిని

తారాగణం: అంజలీదేవి, జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, గిరిజ, రాగిణి, ఎన్.టి. రామారావు, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రాజనాల.

దీపక్ హైదరాబాద్. నేడు 3 ఆటలు: 2-15, 5-45, 9-30.

రాజేశ్వర్ సికింద్రాబాద్. నేడు 3 ఆటలు. 2-30, 6-0, 9-30గం॥

మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.

(Cima) నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

వ్యవస్థాపన: 1906.

హెడ్ ఆఫీసు బొంబాయి.

చందా వేయబడిన మూలధనం	...	రు. 5, 50, 00, 000
చెల్లించబడిన మూలధనం	...	,, 3, 00, 00, 000
రిజర్వు నిధులు	...	,, 3, 10, 00, 000
వర్కింగ్ నిధులు	...	,, 100 కోట్లు.

డైరెక్టరు

శ్రీ కోవస్‌జీ జహాంగీర్, బరోనెట్, జి. బి. ఇ. కె. సి. ఐ. ఇ.

చైర్మన్

శ్రీ అంబాలాల్ సారాభాయ్ — శ్రీ కృష్ణరాజ్ ఎం. డి. శాకర్ సే
సర్ జోసఫ్ కె. కె. బి. ఇ. — శ్రీ ఎ. డి. షరాఫ్
శ్రీ రామ్‌నివాస్ రామ్‌నారాయణ్ — శ్రీ మదన్ మోహన్ మంగళదాస్
శ్రీ భగవాన్‌దాస్ సి. మెహతా — శ్రీ ఎన్. కె. పెటిగరా
సర్ విఠల్ ఎన్. చందావర్‌కర్

ఇండియాలో అన్ని ముఖ్య కేంద్రాలలోను శాఖలు గలవు.

విదేశీయ శాఖలు:- లండన్, ఏడెన్, నైరోబి, కంపాల, జింజా మొంబాసా మరియు తూర్పు ఆఫ్రికాలో దార్-ఎస్-సలామ్ కరాచీ సింగపూర్, జపాన్‌లో టోకియో, ఒసాకా.

ప్రపంచమంతటా ఏజంట్లు మరియు కరెస్పాండెంట్లు గలరు.

సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలపై 2½ % వడ్డీ ఇవ్వబడును. రు. 500 అంతకు మించిన మొత్తముల ఫిక్సెడు డిపాజిట్ ఖాతాలపై 3½ % వడ్డీ ఇవ్వబడును.

సమంజసమైన నిబంధనలమీద షార్టుటర్మ్ మరియు కాల్ డిపాజిట్లు వివిధ సైజులలో సేఫ్ డిపాజిటు లాకర్లు లభించును.

విదేశ మారకంతో కలుపుకొని అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

హైదరాబాద్-ద. శాఖ:- బి-4-929 సుల్తాన్‌బజార్, హైదరాబాదు-ద. టెలిఫోన్ నెం. 4099తో సంప్రదించండి.

ఎమ్. ఎస్. కేస్వాలా, ఏజంటు, హైదరాబాద్. — టి. ఆర్. లాల్‌వాణి, జనరల్ మేనేజర్. (A.A)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనులకై రిజిస్టరైన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్దనుండి సీల్డు టెండర్లుకోరబడుచున్నవి.

వ. నెం.	పనిపేరు.	కంట్రాక్టు మొత్తం	అగ్రిమెంటు పద్ధతి.	చలానారూపమున టెండరుతో పాటు చెల్లించవలసినబయానా ధనము.
		రు.		రు.
1.	హైదరాబాదుజిల్లా మెడచల్‌లో బేసిక్ ట్రైనింగ్ పాఠశాల, హాస్టలు భవనముల నిర్మాణము.	1,58,000	పూర్తికంట్రాక్టు.	8,955

1. టెండర్లు 18-8-58 తేదీ బుధవారము సా. 3-30 గంటలవరకు స్వీకరించబడును.
2. 18-8-58 తేదీ బుధవారము సా. 4 గంటలకు టెండర్లు దిగువ సంతకంచేసిన అధికారిచే తెరువబడును
3. రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్ వగైరాతోసహా టెండరు పత్రము ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో 30-7-58 నుండి 6-8-58 వరకు - యీరెండురోజులుకూడా - రు 18-25 న. పై. ల, అక్షరాల పరమూడు రూపాయిల ఇరవై అయిదు నయాపైసల వెలకు విక్రయించబడును. ఏ పరిస్థితుల్లోనూ యీసొమ్ము ముదరా ఇవ్వబడదు.
4. అగ్రిమెంటుకాండు సంతకముచేసిన తేదీయే మార్కవుట్ తేదీగా పరిగణించి, ఆనాటినుండి 12 నెలల లోగా పనిమొత్తము పూర్తిచేయవలెను.
5. ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్లుమాత్రమే యీపనికి టెండరు పంపవర్సులు.
6. ఈపని ఎం. డి. ఎస్. ఎస్. ననుసరించి జరుగవలెను.

కె. రామస్వామి,

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు.

11వ సంయుక్తవారం
సాటిలేనిమహత్తర
వినోద చిత్రము.
పంచోరీహారి
ఫరిష్తా

దిల్ షాద్
హైద్రాబాద్.
మనోహర్
సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:-3-0, 6-15,9-30
బుకింగ్‌కొరకు:
మెసర్స్ స్వస్తిక్ ట్రేడర్స్-22
మొదటి మెయిన్‌రోడ్ గాంధి
నగర్, బెంగళూరు. 9.
CIMA

నేటి రాత్రి నేటి రాత్రి

తారాగణం:- * జగ్గయ్య, * జానకి, * గిరిజ,
* ఆర్. నాగేశ్వరరావు, * హేమలత,
* వై. వి. రావు.
ఒకే ప్రయాణము:
నాగర్ & అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 2-45, 6-15 మరియు 9.30 గం॥
(A) రాజశ్రీ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

రమ్యమైన 2వ వారము
ఫిలిమిస్థాన్‌వారి
* తుమ్‌సాథ్‌హీదేఖ్ *
తా॥ షమ్మికపూర్, అమిత, ప్రాణ్, బి. ఎమ్. వ్యాస్
నేడు 3 ఆటలు: 3-30; 6-30; 9-30 గం॥
మినర్వా - సికింద్రాబాద్.
(Cima) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

8వ సంయుక్త వారము
వినోద ప్రొడక్షన్స్ వారి
* మహాదేవి *
తా॥ సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. సి. రామ్‌చందర్.
రీగల్ హైద్రాబాద్. సెలెక్ట్ బొల్లారమ్.
నేడు 3 ఆటలు:- 2-30, 6-0 మరియు 9.30 గం॥
మరియు రాధాకృష్ణ మహబూబ్‌నగర్. రామాటాకీస్ కొత్తగూడెం.
Cima పూర్ణా రిలీజ్.

జాతీయవార్తలు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశ్వర కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైదరాబాదు, జులై 18
180- శిర్లు. పల్లా ఒక్కంటికి

తొడ్డులియ్యం	54-0-0	57-8-0
సెంబర్లు కొ॥	57-8-0	62-8-0
సాంబర్లు కొ॥	67-0-0	70-0-0
మూకలు	32-0-0	43-0-0
వరంగల్ సాం॥ కొ॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి	60-8-0	61-0-0
కందులు చిన్నవి	54-0-0	55-0-0
నువులు	54-8-0	55-0-0
వనగలు		50-8-0
తెల్లం	44-0-0	50-0-0
పొర్లు కొత్తవి	69-0-0	70-0-0
తెల్లజొన్నలు	38-0-0	42-4-0
పచ్చ జొన్నలు		40-0-0
మిరపకాయలు	175-0-0	210-0-0
నమువు		60-0-0
పుల్లిగడ్డ కొ॥	16--0	20-12-0
చింతపండు కొ॥	49-0-0	59-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
బోధన్ శక్కర (సం॥18)		107-0-0
పెద్దకందిపప్పు	80-0-0	85-0-0
పెనగపప్పు	61-0-0	68-0-0
పెసరపప్పు	75-0-0	95-0-0
మినుపపప్పు	74-0-0	75-0-0
లంకపిండి	61-0-0	68-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	6-0-0	7-0-0
మెట్లిగడ్డ	7-0-0	10-0-0
పల్కు నూనె		17-0-0
బాలుగడ్డలు		6-4-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వాగ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును

గ్రామ వార్తలు

పుప్పాల్ గూడాలో
వనమహోత్సవం

పుప్పాల్ గూడ, జులై 18

ఈగ్రామములో తేది 15-7-1958 రోజున వన మహోత్సవము జరుపబడినది. ఇందు గ్రామస్థులు మరియు పాఠశాల బాలబాలికలు తగు ఉత్సాహములో 49 చెట్లు పాఠశాల భవనము ముందు మైదానములో మరియు గ్రామ రోడ్డుకు ఇరుప్రక్కల నాటినారు. మరియు గ్రామస్థులు తమ స్థలములలో చాదాపు (50) చెట్లు నాటినారు. ఈప్రకారంగా మొత్తం గ్రామస్థులు కలిసి జయప్రదంగా వనమహోత్సవము జరిపినారు. ఇందుకు ముఖ్యముగా లక్ష్మయ్య మరియు ఇతర ముఖ్య గ్రామాధికారులు ఎక్కువ శ్రద్ధ వహించి దూరదూరముండి చెట్లుతెచ్చి నాటినారు. గ్రామ పాఠశాల బాలబాలికలు ఉదయ ప్రభాత్ ఫేరీ సలిపి చెట్లకు నీరుపోసిన తదుపరి ప్రార్థన చేశారు. ప్రధానోపాధ్యాయులు హన్మంతరావుగారు వనమహోత్సవ సందర్భములో ఉపన్యసించి బాలబాలికలకు మరియు గ్రామస్థులను ఉద్బోధించారు.

బంట్వారంలో వనమహోత్సవం

బంట్వారం జులై 18

బంట్వారం తా॥ వికారాబాద్ గ్రామమున తేది 10 జులై 1958 నాడు కడువేడుకతో వనమహోత్సవము జరుపబడెను. ఉదయము స్థానిక పాఠశాలబాలురు, ఉపాధ్యాయులు, స్థానిక గ్రామసేవక్ శ్రీ మోజెస్ గారు పంచాయత్ అధ్యక్షులు శ్రీ పి. హనుమంతరెడ్డిగారు, కార్యదర్శి శ్రీ బి. రాఘవులుగారు మరియు ఇతరులు కలసి గొప్ప ఊరేగింపు సలిపిరి. తదుపరి హనుమాన్ మందిరము ముందు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పి. హనుమంతరెడ్డిగారు వేపచెట్టునాటిరి. శ్రీ మోజెస్ గ్రా. సే గారు వన మహోత్సవము గురించి బహుచక్కగాఉపన్యసించిరి. గ్రామములోని ప్రతి కుటుంబము నేడు కనీసము ఒక్క చెట్టయిన నాటవలసినదని కోరిరి. పాఠశాలలో శ్రీ పరిమళాచారి సహగారుమామిడి మొక్కను నాటిరి. "విద్యార్థులు యింటికిపోయి వారివారి యింటి పెరడులలో ఒక్కొక్క చెట్టునాటి వాటిని కూడ తమతో సమానముగావృద్ధియగునటులశ్రద్ధవహించి పెంచవలయునని" కోరిరి. తదుపరి ఎన్-ఇ-ఎస్ బ్లాక్ వారు సప్లయిచేసిన డబ్బా పాలను విద్యార్థులకు త్రాపిరి కార్యక్రమము ముగిసెను.

హున్నవాడ విద్యాకమెటి
సమావేశము

మహబూబు నగరం, జూలై 18

ఈనెల 10 వ తేదీన స్థానిక కేంద్ర జూనియర్ బేసిక్ పాఠశాల యందు విద్యాకమెటి మరియు పురప్రముఖుల సమావేశము పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. అనంతరాంగారి ఆహ్వానమునపై శ్రీ జనార్దనరెడ్డి దేశముఖ్ గారి అధ్యక్షతన జరిగెను.

ఇందు శ్రీ కె. అనంతరాం ప్ర॥ ఉ॥ గారు పాఠశాలస్థితిననుసరించి పురప్రముఖులు తగినవిధముగా సహాయం చేయవలసిన కోరగా శ్రీజనార్దనరెడ్డి గారు పాఠశాలకు ఒకగడియారమును బహూకరించగలవని వాగ్దానముచేసిరి. శ్రీ రాఘవాచారిగారు విద్యాకమెటి అధ్యక్షులు పాఠశాలకు సంబంధించిన బోర్డును సిద్ధము చేయించగలనని తెలిపిరి. మరియు కొందరు పాఠశాలకు ధనసహాయము చేయగలమని వాగ్దానం చేసిరి.

శ్రీ కె. అనంతరాం ప్ర॥ ఉ॥ యొక్క కృతజ్ఞతతో సమావేశము ముగిసెను.

మండల్ కాంగ్రెసుకమిటి

నార్కట్టుపల్లి, జులై 18

14-7-1958 రోజున పగలు మూడు గంటల వేళ నార్కట్టుపల్లి మండల కాంగ్రెసు కార్యవర్గ సమావేశము చిట్యాలగ్రామములో మండలాధ్యక్షులైన శ్రీ పంతంగిహనుమంతరావుగారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశములో తాలూకా అధ్యక్షులయిన శ్రీ చాడా గోపాల్ రెడ్డిగారుపాల్గొని ఈ క్రింది తీర్మానములు గావించిరి:

ప్రతియూనిట్ మెంబరు ఖాదీవస్త్రములు ధరించవలయును. 15 దినముల కొకమారు మండలములో జరిగిన విషయములను తాలూకా మరియు జిల్లా కాంగ్రెసు కార్యాలయములకు అందజేయవలయును.

.....

వెండి, బంగారు ధరలు

సము॥దాల గాఘవులుగారి
చంద్రయ్య దుకాణం.
విర్డంబర్ బజా, ఫోన్. నెం. 498
హైద్రాబాదు, జులై 18

బంగారం	107-8-0
అశోక చీపులు	108-0-0
సవరను	69-0-0
వెండి తు. 100 కి.	181-0-0
చిల్లర తు. 1 కి.	1-13-6

సూతన ఇరాకు ప్రభుత్వ నిర్ణయం

రష్యాచైనాలతో దౌత్యసంబంధాల స్థాపనకు

బగ్దాద్, జులై 18

నూతన ఇరాక్ ప్రభుత్వం సోవియట్ యూనియన్ ప్రజా చైనాలతో రాయబార సంబంధాల ఏర్పరచుకొనుటకు నిర్ణయించినది.

నిన్న మరో నాల్గు కమ్యూనిస్టు రాజ్యాలు సూతన ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించినవి. అవి తూర్పు జర్మనీ, హంగరీ, ఉత్తర వియత్‌నామ్, ఉత్తర కొరియా.

అణ్వాయుధాల సమస్యలపై జినీవా సంభాషణలు

భూకంప పద్ధతిపై చర్చల ప్రారంభం

జినీవా, జులై 18

అణ్వాయుధాల పాటవ పరీక్షలను మానివేస్తామని ఒడంబడిక జరిగిన పిమ్మట దాని నెవరైనా ఉల్లంఘించినప్పుడు కనిపెట్టే పద్ధతులను గురించి పాశ్చాత్య సోవియట్ శాస్త్రవేత్తలు జరుపుతున్న సమావేశంలో భూకంప విధానం (సీస్మిక్ విధానం) గురించి యోచించారు.

దీనితోపాటే, రేడియో ధార్మిక శక్తిగల పదార్థాలను సేకరించి, అణ్వాయుధాన్ని ప్రేల్చినదీ లేనిదీ కనిపెట్టడానికి ఇంతకుముందు నిర్ణయించిన పద్ధతుల సారాంశాన్ని తయారుచేయడం విషయంలో మరికొంత ఏకీభావం కుదుర్చుకున్నారు.

అణ్వాయుధాన్ని ప్రేల్చినప్పుడు భూమిలో బయలుదేరే కంపాన్ని (సీస్మిక్ వేవ్స్) కొలిచే పద్ధతి గురించి యోచించారు. ఇది అజెండాలో మూడవ అంశం.

అజెండాలో మొదటి అంశమైన శబ్ద తరంగాల పద్ధతిపై ఇంతకుముందు ఒప్పందం జరిగింది. ఈ పద్ధతిని అమలులో పెట్టటానికి అనేక తావులలో కంట్రోలు స్టేషనులను నిర్మించాలని అంగీకరించారు. రేడియో ధార్మిక శక్తిగల పదార్థాలను సేకరించాలనేది అజెండాలో రెండవ అంశం.

.....

లలిత కళాసమితి

(స్వ.వి)

వరంగల్లు: జూలై 18

గత ఆదివారం సాయంత్రం సెంట్రల్ రైల్వే డివిజన్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. హైదరీ కాజీపేట లలితకళా సమితికి ప్రారంభోత్సవం చేశారు.

యీ ప్రారంభోత్సవ సమావేశానికి శ్రీ ఇ. మధుసూదనరావు, యం. పి. అధ్యక్షత వహించారు.

లలిత కళలు దేశానికి చాలా ఉపయోగమైనవి. మానవ బుద్ధి వికాసానికి అవి చాలా తోడ్పడగలవు. కళాభిరుచి ప్రజలలో పెంపొందించటానికి మా రైల్వే ఉద్యోగులు ఇటువంటి సమితులను ఏర్పాటు చేసుకోవటం చాలా హర్షింపతగినదని శ్రీ హైదరీ గారు అన్నారు.

అధ్యక్ష స్థానంనుండి మాట్లాడుతూ శ్రీ మధుసూదన్ రావుగారు, లలిత కళలకు ప్రాముఖ్యం దేశంలో చాలా కలదన్నారు. కర్నాటక సంగీతాభివృద్ధికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చాలా బాగా పనిచేస్తున్నవని తెలిపిరి చేశారుకూడా.

శ్రీ టి. హయగ్రీవా చారిగారు, యం. ఎల్. ఎ. శ్రీ ఠాకూర్ లాల్, వరంగల్ పురపాలక సంఘ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారుకూడా మాట్లాడినారు. శ్రీ యం.యన్. రావుగారు వందన సమర్పణ గావించారు.

"పరీక్ష" అను నాటక ప్రదర్శన కూడా జరుపబడింది.

.....

తిప్పర్తి మండల కాంగ్రెసు కమిటీ

నల్లగొండ, జులై 18

నల్లగొండ తాలూకా తిప్పర్తి మండల కాంగ్రెసు కార్యవర్గ సమావేశము తేది 13-7-1958న శ్రీ చాడా గోపాలరెడ్డి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుల అధ్యక్షతన జరిగెను. పై సమావేశములో ఈ క్రింది తీర్మానములు చేసిరి. ప్రతి యూనిటు సభ్యుడు ఖాది వస్త్రములు ధరించవలెను. 15 దినవసముల కొకసారి మండల్ కాంగ్రెసు కమిటీ తీర్మానించిన విషయములను తాలూకా కాంగ్రెసు కమిటీ జిల్లా కాంగ్రెసు కమిటీలకు నివేదించవలెను. సమావేశము మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మామిడాల లక్ష్మీనర్సింహారావుగారి కృతజ్ఞతలతో ముగిసెను.

అమెరికా అణుశక్తి కమీషను

కొత్త చైర్మన్‌గా మెక్‌కోను
పదవీ స్వీకరణ

వాషింగ్టన్, జులై 18

అమెరికా అణుశక్తి కమిషన్ చైర్మన్‌గా కాలిఫోర్నియా పారిశ్రామికవేత్త జాన్ మెక్‌కోన్ పదవి స్వీకరించారు.

వైట్ హౌస్‌లో జరిగిన ఉత్సవములో శ్రీ మెక్‌కోన్ ప్రమాణం స్వీకరించారు. ఈ ఉత్సవానికి ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్. పలువురు ఉన్నతాధికారులు హాజరైనారు. గత వారం సెనేటు అణుశక్తి కమిషన్‌లో ఆయన సభ్యత్వాన్ని ఆమోదించింది. అనంతరం ప్రెసిడెంట్ ఐసెన్ హోవరు ఆయనను అయిదుగురు సభ్యులగల ఆ కమిషన్‌కు చైర్మన్‌గా పేర్కొన్నారు.

శ్రీ లెవీస్ ఎల్ స్ట్రాస్ తన అయిదు సంవత్సరాల పదవీ కాలానంతరం జూన్ 30 న ఉద్యోగం విరమించారు. ఆయన స్థానంలో శ్రీ మెక్ కోన్ నియమితులైనారు. శ్రీ స్ట్రాస్ ఇకముందు అణుశక్తి శాంతి కాల ప్రయోజనాల రంగంలో ప్రెసిడెంట్‌కు ప్రత్యేక సహాయకుడుగా ఉంటారు.

మరొక ఉత్సవంలో శ్రీ స్ట్రాస్‌కు ఆయన ప్రపంచ వ్యాప్తమైన అమెరికా అణుశక్తి శాంతికాల ప్రయోజనాల కార్యక్రమం విషయంలో చేసిన కృషికి అమెరికా అణుశక్తి కార్యక్రమానికి చేసిన కృషికి గాను "మెడల్ ఆఫ్ ఫ్రీడమ్" బహూకరించారు.

ఎటువంటి పరిస్థితి సంభవించినా తట్టుకొనగల విధంగా అమెరికాను సిద్ధ పరచటంలో శ్రీ స్ట్రాస్ ప్రపంచ నాయకుడుగా ఉన్నారని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆయనను ఉద్దేశించి అన్నారు. "అయితే అణుశక్తి మానవాభ్యుదయానికి మహావకాశమన్న విషయాన్నికూడా మీరు మరచిపోలేదు. అన్నారు ప్రెసిడెంట్.

ఈ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ హయాంలో ఇంతవరకూ నలుగురికి మాత్రమే లభించింది. ఇది ఉన్నతమైన బహుమానం.

.....

నల్లగొండ తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము

నల్లగొండ, జులై 18

16-7-1958 సాయంత్రము 4 గంటలకు తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీచాడాగోపాలరెడ్డిగారి అధ్యక్షతన తాలూకా కాంగ్రెసు కార్యాలయములో కార్యవర్గసభ్యులు సమావేశమై ఈ దిగువ తీర్మానములు చేశారు:

(1) బంచరాయి భూముల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాసనసభ చిత్తు తీర్మానము పూర్తిగా చదివి దాని యొక్క పర్యవసానము తెలుసుకొని ప్రభుత్వమునకు మరియు ఆక్రమిత రైతులకు సమంజసమైన సూచనలిచ్చుటకు ఈక్రిందకూడిన సభ్యులతో ఒక ఉపసంఘము యేర్పాటు చేయవైనది. శ్రీచాడా గోపాలరెడ్డి, శ్రీ మామిడాల లక్ష్మీనర్సింహారావు, శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ కంచెనపల్లి వెంకటరామారావు గారలు.

(2) వ్యవసాయ తకావీ లకాయ విషయములో జిల్లాకలెక్టరుగారికి నల్లగొండ తాలూకా జాగ పరిస్థితులలో నున్నది కావున కొన్ని రోజుల వరకు వాయిదా వేయడానికి అభ్యర్థించుట.

(3) నల్లగొండ స్థానికంలో ఎస్. ఇ.ఎస్. బ్లాకు యేర్పాటు చేయుటకు శ్రీ జిల్లాప్లానింగ్ అధ్యక్షులతో మరియు గౌరవనీయులైన మంత్రివర్యులతో మనవి చేయుటకు తీర్మానించవైనది.

ఆసఫ్ నగర్ నుండి పానగల్లుకు రాబడే కాలువ శిథిలావస్థలో యున్నది. కావున దానిని బాగు చేయు నిమిత్తం ప్రత్యేకమైన సాహాయ్యాన్ని ప్రభుత్వము నుండి పొందుట, ముచుకుందనదినుండి శాలగౌరవరంకు రాబడే కాలువ పరిస్థితిగూడా పైవిధముగానే యున్నది. కాబట్టి దీనిని గూడా పునర్ నిర్మించుటకు అభ్యర్థించుట.

(5) తాలూకా కాంగ్రెసు కమిటీ ఆర్థిక స్థితిగతులను గురించి వాటి నిధులు మొదలగునవి సేకరించు నిమిత్తము ఒక ఉపసంఘము నియమించవైనది. ఈఉపసంఘముజిల్లా కాంగ్రెసు కమిటీ ఆదేశానుసారము నిధులు సేకరించుటకు తీర్మానించవైనది. పిదప శ్రీ శాయిని శ్రీశైలం తాలూకా కాంగ్రెసుకమిటీ కార్యదర్శి కృతజ్ఞతలతో సమావేశము ముగిసినది.

లేఖావళి

సూర్యాపేట విద్యార్థుల పరీక్షా ఫలితాలు

ఆర్యా!

గత ఏప్రిల్ నెలలో సూర్యాపేట హైస్కూలు హెడ్మాస్టరుకు విద్యార్థులకు మధ్య జరిగిన ఘర్షణ విద్యార్థుల సమ్మెను పురస్కరించుకొని మేము కొందరం బాధ్యతగల పార్టీనాయకులము, పురప్రముఖులము మరియు తహసీలుదారు శోక్యం కలిగించుకొని వివాద పరిష్కారము గావించి ప్రశాంత వాతావరణమును సృష్టించినాము.

మా అందరికి ఆశ్చర్యం కలిగేలా శ్రీ హెడ్మాస్టరుగారు ప్రతి కారం తీసుకోవాలన్న భావంతో నిష్కారణంగా విద్యార్థి నాయకులు ఐదుగురిపై చర్య తీసుకోవలసినదిగా రిపోర్టు కావించారు. దానితో డిప్యూటీ డి పి ఐ గారు విచారణ కావించకుండా, మే 2వ తేదీన సూర్యాపేటకు విచ్చేసి ఏకపక్ష భోగట్టా సేకరణతో విద్యార్థులకు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు. విద్యార్థులు వాటికి సమాధానం చేసవి సెలవుల్లోనే యివ్వడం జరిగింది. అయినప్పటికిని డి. పి ఐ. గారు హెచ్-ఎస్-సి- బోర్డువారికి వాగ్రాసి అన్యాయంగా విద్యార్థులు ఐదుగురి ఫలితాలను ఆపుచేయించారు. దానితో వారి ఆచర్యను నిరసిస్తూ పట్టణ పౌరులు టెలిగ్రాములద్వారా మెమొరాండముల ద్వారా తమ అసంతృప్తిని వెలువరిస్తూ సంపూర్ణ విచారణ కావించి దోషులను శిక్షించవలసినదిగా కోరడం జరిగింది.

అంతట తిరిగి జూన్ 11వ తేదీన డిప్యూటీ డి-పి-ఐ- గారు సూర్యాపేటకు విచ్చేశారు. అప్పుడు శ్రీ తహసీలుదారు తదితర అధికారులు మరియు పట్టణ ప్రముఖులు వివిధ రాజకీయ నాయకులు ఎం-ఎల్-ఏలు శ్రీ వారిని కలిసి అసలు వాస్తవాలు విన్నవించి నిర్దోషులగు విద్యార్థులపై ఏలాంటి చర్యాతీసుకోకూడదని ఏకగ్రీవముగా వారిని కోరారు. అందులకు, అధికార అనధికారుల అందరి విన్నపములు విని సంతుష్టి చెందిన శ్రీ డి-డి-సి ఐగారు అంగీకరించి ఆపబడిన హెచ్-ఎస్-సి-విద్యార్థుల ఫలితాలను 4,5 రోజులలో ప్రకటిస్తామనియు, విద్యార్థులపై ఏలాంటి చర్యను తీసుకోబోమనియు ప్రకటించారు. ఈ విధంగా హామీ యిచ్చి డి-డి-పి-ఐ-గారు వెళ్ళిపోయి నేటికి వెలరోజులు దాటిపోయినను ఫలితాలుప్రకటించకపోవడము విచారకరం. ఈ మధ్య కాలంలో విద్యార్థులు, రాజకీయ నాయకులు, ఎమ్-ఎల్-ఏలు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులుయింకా తదితరులు ఎందరో రాయబారాలువచ్చి వారిని కలువగా రేపు, మాపు ప్రకటిస్తాం అంటూ అర్థం లేనివాయిదాలు వేస్తూవస్తున్నారు.

కాలేజీలలో అడ్మిషన్ గడువు కూడా దాటిపోయినది. యింతవరకు ఏ మాత్రం శ్రద్ధవహించక విద్యార్థుల ఫలితములు ప్రకటించక పోవడం తాలూకా ప్రజానీకాన్ని, విద్యార్థులను ఆందోళన పరచుచున్నది. విద్యాశాఖ అధికారులు కావాలని నిష్కారణంగా యిలాంటి శోక్యం చేయడం గర్హణీయం.

కావున ప్రభుత్వంవారు తక్షణమే యీ విషయంలో శోక్యం కలిగించుకొని అధికారులు చేయుచున్న యీ అసందర్భ జాప్యముపై తగుచర్య తీసుకొని తక్షణమే విద్యార్థుల ఫలితాలు ప్రకటింప చేయిస్తారని ఆశిస్తున్నాము.

ఇట్లు
రౌతు రాజేశ్వర్ రావు,
పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్

ఆంధ్రప్రదేశ్ షాప్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

హైద్రాబాద్, జులై 18

ఆంధ్రప్రదేశ్ సమాఖ్య గుమాస్తాల సంఘ ప్రధాన కార్యదర్శి పి. వాసుదేవ్ గారు ఒక ప్రకటనలో ఇలా తెల్పుచున్నారు:

24-8-1958 తేది ఆదివారం రోజున ఫెడరేషన్ యొక్క ప్రథమ వార్షిక మహోత్సవము విజయవాడ బ్రాంచ్ ఆఫీసులో చేయుటకు నిశ్చయించ బడినది.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వర్తక గుమస్తాసంఘాలు ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొని గుమస్తాల యొక్క రక్షణకైసరి అయిన కార్యక్రమాన్ని రూపొందించి జయప్రదముగా చేయగలరని కోరుచున్నాము.

ఈ సమావేశానికి ఫెడరేషన్‌లో సభ్యత్వము పొందిన సంఘాలు మరియు చేరని వర్తకగుమస్తాల సంఘాలుకూడ 100 సభ్యులకు ఇద్దరు చొప్పున ప్రతినిధులను పంపవచ్చును.

ప్రతి నిధి ఒక్కంటికి రు. 2-0-0 రుసుము పంపవలెను. ఈ యొక్క ప్రతి నిధుల రుసుము తేది 31-7-58 లోగా విజయవాడ ఫెడరేషన్ బ్రాంచ్ ఆఫీసు అడ్రస్‌తో మనియార్డర్ ద్వారా చేరవలెను.

జోర్డాన్‌లో బ్రిటన్ జోక్యం

63ఓట్ల మెజార్టీతో కామన్సుసభ ఆమోదం

లండన్, జులై 18

314 ఓట్లు అనుకూలంగాను 26 ఓట్లు ప్రతికూలంగాను జోర్డాన్‌కు బ్రిటన్ సైన్యాన్ని పంపడాన్ని కామన్స్‌సభ ఆమోదించినది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేయడంలో లేబర్ పార్టీతో లిబరల్ గ్రూపుకు చెందిన ఆరుగురు సభ్యులు చేతులు కలిపారు. అయినా ప్రభుత్వం 63 ఓట్ల మెజారిటీతో ఈ వ్యవహారంలో ఆమోదాన్ని పొందడం విశ్లేషాంగ విధానంలో ఇటీవలగా ఎన్నడూ జరుగలేదు. ఓటు తీసుకొనే సమయాన సభలో కొందరు కార్మికసభ్యులు లేరు.

ఈ చర్చలో బ్రిటిషు ప్రధాని మాక్మిలన్ జోర్డాన్‌కు ప్రస్తుతం 2వేల పారాట్రూపర్లు పంపబడినారని ఇంకా అవసరమైతే పరిస్థితుల ప్రాబల్యాన్ని బట్టి మరి కొంతమంది పంపబడగలరని తెలిపారు.

చర్చను ముగిస్తూ లేబర్ పార్టీ ప్రతినిధి అనోరిస్ బెవాన్ జోర్డాన్‌లో బ్రిటన్ జోక్యాన్ని విమర్శించారు.

అమెరికా అభివృద్ధికిగల కొన్ని ప్రధాన కారణాలు

మాజీ ఇండియా రాయబారి
మెహతా వివరణ

బొంబాయి, జులై 18

"అమెరికా అమోఘంగా అభ్యుదయం, అభివృద్ధి చెందడానికి ముఖ్యమైన కారణాలు ఇవి: ఆ దేశ ప్రభుత్వ పద్ధతివల్ల ప్రజలకు స్వేచ్ఛ లభించడం; అందరికీ సమానావకాశాలుండడం; సాహసోపేతులు కావడం; సాంకేతిక సామర్థ్యాలు కలిగి ఉండడం" అని అమెరికాలో మాజీ ఇండియన్ రాయబారి జి. ఎల్. మెహతా ఇటీవల ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం, ఇండో-పాక్ అమెరికన్ అసోసియేషన్ కలిసి గ్రిన్స్ హోటలులో ఏర్పాటుచేసిన ఈ సభకు వ్యాపారస్థులు, పురప్రముఖులు 400 మందికి పైగా హాజరయారు.

"డబ్బు సంపాదించాలని అమెరికనులు తలపోశారుగాని, సంపాదించి కూడ బెట్టాలని మాత్రం చూడలేదు" అన్నారు మెహతా. "ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం వారు సమష్టిగాను, వ్యక్తిగతంగాను చూపిన దాతృత్వ ఫలితంగా యూరప్ పునరుద్ధరణ జరిగింది అభివృద్ధి లోపంగల అనేక దేశాలకు వారిప్పుడుసహాయపడుతున్నారు.

"తమ సహాయం పొందుతున్నాయి గనుక ఆ దేశాలు అమెరికా విదేశ విధానాన్ని అనుసరించాలని బాధ్యత గల ఏ అమెరికన్ వ్యక్తికూడ భావిస్తాడని అనుకోను. ఒకవేళ వారికి రాజకీయోద్దేశమేదైనా ఉన్నదీ అంటే, అది-ఈ దేశాలు సర్వ స్వతంత్రమై, స్వేచ్ఛ అనుభవిస్తూ, దిన దిన ప్రవర్ధమానం కావాలని మాత్రమే"

అమెరికా భౌతిక సంపదభివృద్ధిని గురించి చెబుతూ ఆయన అన్నదిది: "అమెరికా సంపదభివృద్ధికి మూల కారణం భవిష్యత్తు యెడల ఆ దేశ ప్రజలకుగల విశ్వాసం, ఆశాభావం ఉండడం; సాహసం చూపడం; ఉపయుక్త విషయాలలో ప్రజ్ఞ చూపడం" ఈ సందర్భంలో ఆయన ఈ అమెరికన్ సూక్తిని ఉదాహరించారు: "కష్టంగా ఉన్న పనులు మొదటచేసి పెడ్దాం" అసాధ్యమైన పనులను కొంచెం రోజులు వాయిదా పెడ్దాం".

అమెరికా రాజ్యాంగ పద్ధతిని గురించి ఆయన వివరిస్తూ, రాజ్యాంగ చట్టం ద్వారా తమకు సంక్రమించిన అధికారాలను కాపాడుకోడానికి అమెరికా కార్య నిర్వాహక, న్యాయ శాసన సభాశాఖలకుగల స్వాతంత్ర్యం ఉన్నదని వింటే ఏ భారతీయునకైనా ఆశ్చర్యం కలుగుతుందని ఆయన చెప్పారు.

అమెరికన్ ప్రజల ఉత్తమ జీవన ప్రమాణాన్ని గురించి మెహతా విపులీకరించి చెబుతూ ఉదాహరణలు, లెక్కలు పేర్కొన్నారు. "మిగతా ప్రపంచంలో బహు కొద్ది మంది మాత్రమే అనుభవిస్తున్న సౌకర్యాలను, సౌఖ్యాలను అమెరికాలో అధిక సంఖ్యాకులు అనుభవిస్తున్నారు. వారితగా అభివృద్ధి కావడం ఎవరి నిర్బంధం వల్లనూ జరగలేదు. వస్తువులను కొల్లలుగా ఉత్పత్తిచేసి, ప్రజాబాహుళ్యం వాటిని వినియోగించుకోవలాగ చేస్తారు. ఇది వారి ఆర్థిక విధానం, దాన్ని రూపొందించుకొన్న ఫలితంగా వారు అభివృద్ధి చెందారు.

"అమెరికా ఆర్థిక విధానం గత 30 సంవత్సరాలనుంచి మార్పు చెందుతున్నది. ఈనాడు అమెరికా ఆర్థిక రంగంలో ప్రభుత్వం కంట్రోలు, జోక్యం కొంతవరకు ఉన్నవి. సూత్రప్రాయంగా ఇది ఆమోదించబడలేదుగాని, ఆచరణలో మాత్రం జరుగుతున్నది.

"అమెరికనులు కార్యవాదులు. సంఘ శ్రేయోభిలాషులు. కేవల సూత్రాలు, సిద్ధాంతాలు మొదలైనవాటిలో వారికి మక్కువ శ్రద్ధ లేదు. ముఖ్యంగా వారి మనస్సు ఇంజనీరింగు విషయంలో పనిచేస్తూంటుంది. వస్తువులను ఉపయోగ యోగ్యంగా మార్పు చేసుకోవడం, వృద్ధిచేసుకోవడం, వాటిని ప్రజాబాహుళ్యంకోసం ఉత్పత్తి చెయ్యడం వీటిలోవారు అందరిని మించినవారు. అప్లయిడ్ సైన్స్, టెక్నాలజీలలో వారు నిజంగా ప్రపంచాన్ని తమ వెంట నడిపించారు. వారు పదే పదే చెప్పుకొనే మాట ఇది: ఇంకా ఎక్కువ చెయ్యాలి; ఇంకా యెక్కువ చెయ్యాలి".

"అష్టావధానము"

సికింద్రాబాద్, జులై 18

18-7-1958 వ తేదీ ఆదివారము నాడు సాయంకాలము 5-30 కు బ్రహ్మశ్రీ కవి శార్దూల కిశోర గౌరీ భట్ల రామకృష్ణ కవిగారి 'యష్టావధానము' లాలాగుడిలోని మున్నాలాల్ సంస్కృత కళాశాల ఆవరణమునందు జరిగినది. సభకు శ్రీ అనుములరాఘవ శర్మగారు పి. ఓ. ఎల్ అధ్యక్షత వహించినారు. అష్టావధాన కార్యక్రమములో శ్రీజె అమరనాథశాస్త్రి గారు, శ్రీ పరాయితం కృష్ణమూర్తి శాస్త్రి ప్రభృతులు పాల్గొనినారు. శ్రీ విశ్వనాథము శ్రేష్ఠిగారు మున్నగు వైశ్య బృందము అవధానిగారికి సూటిపదహేళ్లిచ్చి సన్మానించినది. శ్రీ విశ్వనాథ శర్మ, బి ఓ ఎల్; ప్రధానోపాధ్యాయులు. మున్నాలాల్ సంస్కృత కళాశాల గారి ధన్యవాదములతో సభ సమాప్తమైనది.

6వ సంయుక్త వారము
ప్రతిభావారి
దొంగలున్నారు జాగ్రత్త!

జి.వరలక్ష్మి.
గిరిజ.
జగ్గయ్